



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY






సంపుటి 10 | సంచిక 95 | కర్నూలు | మంగళవారం 29 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# ఐటి గురించి మాట్లాడితే ఆశ్చర్య పోయారు

### ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్స్ రాబోతున్నాయి

### విట్ కాలేజీ క్యాంపస్‌లో చంద్రబాబు ప్రసంగం



అమరావతి,ఏప్రిల్28(శ్రీచక్ర) తాను ఐటి గురించి మాట్లాడితే అంతా ఆశ్చర్య పోయారని, ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్స్ రాబోతున్నాయని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్‌లో 14 నెలల్లోనే గతంలో హైటెక్ సిటీ పూర్తి చేసినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. భవిష్యత్ అంతా ఐటీదేనని అప్పట్లో తల్లిదండ్రులకు పిలుపునిచ్చామని చెప్పారు. స్టార్టప్ కంపెనీల కోసం వి-లాంచ్ పాడ్ 2025ని చంద్రబాబు ఆవిష్కరించారు. అమరావతిలోని విట్ వర్సిటీలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. 'ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు ఉంటారు. అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారన్నారు. మే 2న ప్రధానమంత్రి మోదీ అమరావతికి వస్తున్నారు. ప్రధాని చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభం కాబోతోంది. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశా.. ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నా. ఒకప్పుడు ప్రభుత్వ అటెండర్ ఉద్యోగానికి కూడా డిమాండ్ ఉండేది. ఇప్పుడు కలెక్టర్ పోస్టు కంటే ఐటీ ఉద్యోగానికే డిమాండ్ ఎక్కువగా ఉంది. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్‌మెంట్లు వస్తున్నాయి. మీరు ఉద్యగంలో సంతృప్తి చెందవద్దు.. కొత్త సంస్థలు స్థాపించండి. సిలికాన్ వ్యాలీలో కంపెనీల సీఈవోలంతా తెలుగోళ్లు, భారతీయులే. తీవ్రవాదం సమస్యలు భారత్‌ను ఏమీ చేయలేవు' అని చంద్రబాబు అన్నారు. వచ్చేనెల 2న ప్రధాని మోడీ అమరావతికి వస్తున్నారు. ప్రధాని రాక కోసం పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తోంది ఏపీ ప్రభుత్వం .. లక్షలాదిగా రైతులు, ప్రజలు తరలి రావడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.. సెక్రటేరియట్ వెనుక స్థలంలో అతిపెద్ద సభ ఏర్పాటు చేస్తున్నారు.. ఆ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు..అమరావతి పునర్నిర్మాణానికి ప్రధాని మోడీని సీఎం స్వయంగా ఆహ్వానించారు.. సభకు ప్రధాని మోడీ, మధ్యాహ్నం 3:25కి వస్తారు.. 3:32కి వేదిక మీదకు వస్తారు.. 3:50కి 11 నిముషాల అమరావతి పనుల వీడియో ప్లే అవుతుంది.. 4:05 నుంచి 40 నిముషాలు ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తారు.. ఆ తరువాత ప్రధాని నరేంద్ర మోడీ బయల్దేరి వెళ్తారు? అయితే? మోడీ రాక సమయంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు ఉంటాయి.. అలాగే రైతులు చేరుకోవడానికి కావాల్సిన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని సీఎం ఆదేశించారు. ఇకపై ప్రధాని మోడీ పర్యటన పూర్తయ్యే వరకు ప్రతీరోజూ సీఎం సమీక్షలు నిర్వహించనున్నారు..ఈ సందర్భంగా మహాత్మా గాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశముఖ్ బ్లాక్ నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులుంటారని, అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారని అన్నారు. తెలుగువాళ్ల జనాభా 5 శాతమే.. ఐఐటీల్లో సీట్లు మాత్రం 20 శాతం మనోళ్లవే అని వ్యాఖ్యానించారు.

## ఐదేళ్లు వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన వైకాపా: నిమ్మల

ఏలూరు,ఏప్రిల్28 (శ్రీచక్ర) :ఏపీలో ఐదేళ్లపాటు వ్యవసాయ రంగాన్ని మూతవేసిన వైసీపీ వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. సోమవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు, వెంకటాపురం గ్రామాల్లో కాలవగట్లను రహదారులుగా మార్చే పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో రైతులను పూర్తిగా విస్మరించిన జగన్‌కు, ఆ పార్టీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రైతుల రహదారుల కోసం ఒక్క తట్ట కంకర వేయలేదని మండిపడ్డారు. కాల్వల్లో ఒక తట్ట పూడిక మట్టి తీసింది లేదని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్రానికి వైసీపీ అవసరం లేదని.. ఆ పార్టీకి ఓట్లు- అడిగి అర్హత లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు చేశారు.




## 10 జిల్లాలకు సంబంధించి నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసిన ప్రభుత్వం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం 10 జిల్లాలకు సంబంధించిన పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసింది. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 10 జిల్లాలకు సహకార బ్యాంకు, జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల ఛైర్మన్లను నియమిస్తూ ఆ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

జిల్లా సహకార బ్యాంకు ఛైర్మన్లు వీరే..

శ్రీకాకుళం డీసీసీబీ ఛైర్మన్‌గా శివ్వల సూర్యనారాయణ టిడిపి

విశాఖ డీసీసీబీ ఛైర్మన్‌గా కోన తాతారావు( జనసేన)

విజయనగరం డీసీసీబీ ఛైర్మన్‌గా కిమిడి నాగార్జున(టిడిపి)

గుంటూరు డీసీసీబీ ఛైర్మన్‌గా మాకినేని మల్లికార్జునరావు(టిడిపి)

కృష్ణా డీసీసీబీ ఛైర్మన్‌గా నెట్టెం రఘురామ్(టిడిపి)

నెల్లూరు డీసీసీబీ ఛైర్మన్‌గా ధనుంజయరెడ్డి(౦ఆఖ)

చిత్తూరు డీసీసీబీ ఛైర్మన్‌గా అమాస రాజశేఖర్‌రెడ్డి(టిడిపి)

అనంతపురం డీసీసీబీ ఛైర్మన్‌గా కేశవరెడ్డి(టిడిపి)

కర్నూలు డీసీసీబీ ఛైర్మన్‌గా విష్ణువర్ధన్‌రెడ్డి(౦టిడిపి)

కడప డీసీసీబీ ఛైర్మన్‌గా బి. సూర్యనారాయణరెడ్డి(టిడిపి)

జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల ఛైర్మన్లు వీరే..

శ్రీకాకుళం డీసీఎంసీ ఛైర్మన్‌గా అవినాష్ చౌదరి(టిడిపి)

విశాఖ డీసీఎంసీఛైర్మన్‌గా కొట్ని బాలాజీ(టిడిపి)

విజయనగరం డీసీఎంసీ ఛైర్మన్‌గా గొంప కృష్ణ(టిడిపి)

గుంటూరు డీసీఎంసీ ఛైర్మన్‌గా వడ్రాణం హరిబాబు(౦టిడిపి)

కృష్ణా డీసీఎంసీ ఛైర్మన్‌గా బండి రామకృష్ణ(జనసేన)

నెల్లూరు డీసీఎంసీ ఛైర్మన్‌గా గొనుగోడు నాగేశ్వరరావు(౦టిడిపి)

చిత్తూరు డీసీఎంసీ ఛైర్మన్‌గా సుబ్రమణ్యం నాయుడు(౦టిడిపి)

అనంతపురం డీసీఎంసీఛైర్మన్‌గా నెట్టెం వెంకటేశ్వర్లు(టిడిపి)

కర్నూలు డీసీఎంసీ ఛైర్మన్‌గా నాగేశ్వరయాదవ్(టిడిపి)

కడప డీసీఎంసీఛైర్మన్‌గా యర్రగుండ్ల జయప్రకాశ్(టిడిపి)

## పద్మభూష్ణ అందుకున్న బాలకృష్ణ

### రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా స్వీకరణ

న్యూఢిల్లీ,ఏప్రిల్28 (శ్రీచక్ర) : ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది.

## చెత్త సేకరణకు అధిక ప్రాధాన్యం

### మంత్రి నారాయణ వెల్లడి




విజయవాడ,ఏప్రిల్28(శ్రీచక్ర) సేకరణకు మున్సిపల్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. సోమవారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో కెపాసిటీ- బిల్డింగ్, బిహేవియరల్ చేంజ్‌పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్ షాప్‌నకు మంత్రి నారాయణ, కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపాలిటీల్లో సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ తొలగించడం ఎంతో సవాల్‌తో కూడినదని అన్నారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో 6500 టన్నుల సాలిడ్ వేస్ట్ ప్రతి రోజూ వస్తుందని చెప్పారు. ఏరోజు కారోజు ఈ చెత్తనంతా తొలగించాలని అన్నారు. గత జగన్ ప్రభుత్వం 80 లక్షల టన్నుల చెత్తను వదిలి వెళ్లిందని మంత్రి నారాయణ అన్నారు.

## దిద్దుబాటు చర్యలకు దిగిన కాంగ్రెస్ అధిష్టానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28(శ్రీచక్ర) : పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో విపక్ష కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమవుతోన్నాయి. ఆ నాయకుల వ్యాఖ్యల కారణంగా.. ఆ పార్టీ తీవ్ర విమర్శల ఎదుర్కొవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పందించింది.



పార్టీ మార్గదర్శకాలను కట్టుబడి ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అందుకు భిన్నంగా వ్యాఖ్యలు చేయవద్దంటూ పార్టీ నేతలకు అధిష్టానం క్లియర్ కట్‌గా సూచించింది. ఈ మేరకు పార్టీ అధిష్టానం సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది.పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్దరామయ్యతోపాటు ఆయన కేబినెట్‌లోని మరో మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరి వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. ఆ క్రమంలో ఈ దాడులపై పార్టీ వైఖరిపై సర్వత్ర గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అంతేకానీ.. ఎవరి నిర్ణయాలు వారు బాహటంగా చెప్పకూడదని సూచించింది. పహల్గాం దాడి ఘటనపై భవిషత్తులో పార్టీ చేసే ప్రకటనకు నిబద్దతో కట్టుబడి ఉండాలని నాయకులను ఆదేశించింది.ఏప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఐదు నుంచి ఆరుగురు తీవ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. ఈ ఉగ్రదాడితో దేశం యావత్తు ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఈ నేపథ్యంలో భారత్ పాకిస్థాన్ మధ్య సంబంధాలు క్షీణించాయి.



## ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి సహకరించండి

### ఢిల్లీలో కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్

ఢిల్లీ, ఏప్రిల్ 28(శ్రీచక్ర): ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి అగ్రగామి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను స్థాపించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి పూర్తిగా సహకరించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రిచిరాగ్ పాశ్వాన్‌ను..మంత్రి టి.జి భరత్ కోరారు. సోమవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. టమోటా పంటను అధికంగా పండిస్తున్న రాయలసీమ జిల్లాల్లో ఆపరేషన్ గ్రీన్స్ పథకం కింద మొదటి విడత రెండవవిడత మొత్తనీ రూ. 9.76 కోట్లు విడుదల చేయాలని మంత్రి టి.జి భరత్ కోరారు. ఆరు నెలల్లోపు మొత్తం ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేయడానికి మిగిలిన గ్రాంట్ మొత్తం రూ. 34.17 కోట్లు విడుదల చేయాలని వినతిపత్రం ద్వారా కోరారు. రాయలసీమ జిల్లాల్లో రైతులు టమోటా పంటను అత్యధికంగాసాగుచేస్తారని కేంద్ర మంత్రికి వివరించారు. టమోటా ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్స్ ఏర్పాటుచేయడంద్వారా పంట కోత తర్వాత నష్టం జరగకుండా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.రాష్ట్రంలోని దక్షిణ ప్రాంతానికి ఈ కేంద్రాలు ఎంతో ముఖ్యమైనవని చెప్పారు. దేశంలో అత్యంతవేగంగాఅభివృద్ధిచెందుతున్నరాష్ట్రాలలోఒకటిగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందన్నారు. ఇక రాష్ట్రంలోని అన్ని జిల్లాలను అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వంకృషి చేస్తోందన్నారు.ఇందులో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో 175 పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి టి.జి భరత్. కేంద్రమంత్రికి వివరించారు ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను అభివృద్ధి చేయడం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోపెట్టుబడులను ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా ప్రభుత్వంకృషి చేస్తోందన్నారు. పీఎంకేఎస్‌వై స్కీమ్స్ కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టాలనుకునే వారు ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా నేరుగా అప్లై చేసుకునేలా ఏపీకి వెసులుబాటు కల్పించాలని మంత్రి టి.జి భరత్ కోరారు. ఇప్పుడున్న ప్రక్రియ పెట్టుబడుల ప్రతిపాదనలను సకాలంలో సమర్పించడానికి ఒక అడ్డంకిగా ఉందన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి ఎంతో దోహదపడే ఈ అంశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని కోరారు.ఈసందర్భంగాతిరుపతి ఐఐటీలో ప్రధాన మంత్రి మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం కింద రూ. 2.67 కోట్ల గ్రాంట్‌తో స్థాపించిన ఇంక్యూబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి రావాలని కేంద్ర మంత్రిని ఆహ్వానించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబందించిన అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు.


# సంపాదకీయం

## కాళ్ల బేరానికి పాకిస్తాన్

భారత్ వైఖరితో తర్జనభర్జన అవుతున్న పాకిస్తాన్.. ఉగ్రదాడిని కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తూ సంచలన కామెంట్స్ చేస్తోంది. తమ పాత్రేమీ లేదంటూ ఒకరోజు.. యుద్ధానికి సిద్ధమంటూ మరోసారి వ్యాఖ్యలు చేస్తూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. ముఖ్యంగా.. పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. తాజాగా.. పహల్గామ్ ఉగ్రదాడి వ్యవహారంలో రష్యా, చైనా జోక్యం చేసుకోవాలని కోరారు. భారత్ అబద్ధం చెబుతోందా?.. తాము వాస్తవాలు మాట్లాడుతున్నామా?.. అనే అంశాలను వెలికితీసేందుకు దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయొచ్చని ఖవాజా ఆసిఫ్ విజ్ఞప్తి చేయడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్– పాకిస్థాన్ సంయమనం పాటించాలని.. ఉద్రిక్తతలను తగ్గించేందుకు చైనా కృషి చేస్తుందని వెల్లడించింది. అదేసమయంలో.. ఉగ్రవాదంపై పోరాటం అన్ని దేశాల ఉమ్మడి బాధ్యత అని స్పష్టం చేసింది. ఇప్పటికే.. పహల్గావ్ ఉగ్రదాడిని అమానవీయ చర్యగాపేర్కొంది డ్రాగన్.పహల్గాం ఉగ్రదాడి భారత్?పాకిస్థాన్ సంబంధాలలో మరో చీలికను సృష్టించింది. ఈ దాడి వెనుక పాకిస్థాన్ మద్దతున్న ఉగ్రవాద సంస్థలు ఉన్నాయనే ఆరోపణలు భారత్‌లో ఆగ్రహాన్ని రేకెత్తించాయిపహల్గాం ఉగ్రదాడి భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేసింది. దీని పర్యవసానంగా అటారీ?వాఘా సరిహద్దు మూసివేతతో సామాన్యుల జీవితాలు అస్తవ్యస్తమయ్యాయి. మూడు రోజుల్లో 450 మందికి పైగా భారతీయులు పాకిస్థాన్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చారు, అలాగే 200 మంది పాకిస్థానీయులు భారత్ నుంచి తమ దేశానికి చేరుకున్నారు. ఈ ఉద్రిక్తతలు వివాహాలు, కుటుంబ సంబంధాలు, మరియు సాంస్కృతిక బంధాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.పహల్గాం ఉగ్రదాడి భారత్?పాకిస్థాన్ సంబంధాలలో మరో చీలికను సృష్టించింది. ఈ దాడి వెనుక పాకిస్థాన్ మద్దతున్న ఉగ్రవాద సంస్థలు ఉన్నాయనే ఆరోపణలు భారత్‌లో ఆగ్రహాన్ని రేకెత్తించాయి. ఫలితంగా, రెండు దేశాల మధ్య దౌత్య చర్చలు స్తంభించాయి, మరియు అటారీ?వాఘా సరిహద్దు మూసివేయబడింది, ఇది రెండు దేశాల పౌరుల ప్రయాణాలను తీవ్రంగా ప్రభావితం చేసింది.ఉద్రిక్తతల నేపథ్యంలో, మూడు రోజుల్లో 450 మందికి పైగా భారతీయులు వాఘా సరిహద్దు ద్వారా పాకిస్థాన్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చారు. వీరిలో గురువారం 100 మంది, శుక్రవారం 300 మంది, శనివారం పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) 2025 ప్రసార బృందంలోని 23 మంది భారతీయులు ఉన్నారు. అదే విధంగా, 200 మంది పాకిస్థానీయులు భారత్ నుంచి తమ దేశానికి చేరుకున్నారు. అయితే, దీర్ఘకాలిక వీసాలు, ఓవర్సీస్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా కార్డులు, లేదా 'రిటర్న్ టు ఇండియా' స్టాంపులు కలిగిన వారిని సరిహద్దు దాటనివ్వకుండా అధికారులు నిరాకరించారు.సరిహద్దు మూసివేత భారత సంతతి కలిగిన విదేశీ పౌరులను కూడా ప్రభావితం చేసింది. పాకిస్థాన్‌లోని నాన్కానా సాహిబ్‌లో నివసిస్తున్న ఒక కెనడియన్ సిక్కు కుటుంబం వాఘా సరిహద్దు ద్వారా భారత్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నించగా, భారత ఇమ్మిగ్రేషన్, భద్రతా అధికారులు అడ్డుకున్నారు. వారిని దుబాయ్ ద్వారా విమాన మార్గంలో ప్రయాణించమని సూచించారు. ఈ ఆంక్షలు సిక్కు యాత్రికులు, కుటుంబ సందర్శనల కోసం పాకిస్థాన్‌కు వెళ్లే వారిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.సరిహద్దు మూసివేత భారత్?పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాహ సంబంధాలను దెబ్బతీసింది. రాజస్థాన్‌లోని బర్మేర్‌కు చెందిన షైతాన్ సింగ్ మరియు పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌కు చెందిన కేసర్ కన్వర్ మధ్య నాలుగేళ్ల క్రితం నిశ్చయమైన వివాహం, వీసా సమస్యల కారణంగా ఇప్పటివరకు జరగలేదు. ఫిబ్రవరి 28, 2025న వీసాలు మంజూరై, ఏప్రిల్ 30న సింధ్‌లోని అమర్‌కట్‌లో వివాహం జరగాల్సి ఉండగా, సరిహద్దు మూసివేతతో ఈ వేడుక రద్దయింది. షైతాన్ సింగ్ కుటుంబం అటారీ?వాఘా సరిహద్దుకు చేరుకున్నప్పటికీ, ఆర్మీ అధికారులు వారిని అనుమతించలేదు, దీనితో కుటుంబం తీవ్ర నిరాశకు గురైంది.భారత్?పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో నివసించే సోధా రాజ్పుత్ సమాజం దశాబ్దాలుగా రెండు దేశాల మధ్య వివాహ సంబంధాలను కొనసాగిస్తోంది. ఈ సంబంధాలు సామాజిక మరియు సాంస్కతిక సమైక్యతకు చిహ్నంగా నిలుస్తాయి. అయితే, పహల్గాం ఉగ్రదాడి మరియు దాని ఫలితంగా సరిహద్దు మూసివేత ఈ బంధాలను దెబ్బతీశాయి. షైతాన్ సింగ్ కుటుంబం వంటి అనేక కుటుంబాలు తమ బంధుత్వాలను కొనసాగించలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. సరిహద్దు మూసివేత షైతాన్ సింగ్ కుటుంబాన్ని నిరాశపరిచినప్పటికీ, వారి వీసాల గడువు మే 12, 2025 వరకు ఉండటం ఒక చిన్న ఆశాకిరణాన్ని అందిస్తోంది. ఈ తేదీలోపు సరిహద్దులు తిరిగి తెరుచుకుంటే, వివాహ వేడుక జరిగే అవకాశం ఉంది. అయితే, ఈ ఆశ రెండు దేశాల మధ్య రాజకీయ ఒడిదొడుకులపై ఆధారపడి ఉంది.సరిహద్దు మూసివేత, కఠినమైన ఇమ్మిగ్రేషన్ ఆంక్షలు సామాన్య పౌరులకు, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లోని కుటుంబాలకు గణనీయమైన ఇబ్బందులను కలిగిస్తున్నాయి. వీసా గడువులు, ఓసీఐ కార్డులు, సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సామాజిక సమైక్యతను కాపాడటానికి రెండు దేశాలు దౌత్య చర్చలను పునరుద్ధరించాలి.

## మే 4 వ తేదీన నీట్ యుజి పరీక్ష నిర్వహణ సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, ఏప్రిల్ 28: మే 4 వ తేదీన నీట్ యు జి పరీక్ష నిర్వహణ సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం నీట్ యుజి పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై చీఫ్ సూపరింటెండెంట్ లు, లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 4 వ తేదీన నీట్ జఉ పరీక్ష కర్నూలు నగరం లోని 16 కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షకు 4466 విద్యార్థులు హాజరు కానున్నారన్నారు..ఈ పరీక్ష మే 4 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు.పరీక్ష నిర్వహణ లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒక్కొక్క పరీక్షా కేంద్రం వద్ద 2+2 పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు..అలాగే పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా కేంద్రాల వద్ద 163 ఃఔూ బవఞబితినీని విధించాలని తహసీల్దార్ లను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సౌకర్యం ఉండాలని,తాగు నీటి వసతి కల్పించాలని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సరైన సమయానికి చేరుకునేందుకు అవసరమైన బస్సు సదుపాయాలు కల్పించాలని, రవాణా విషయంలో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల దగ్గర మెడికల్ స్టాఫ్ తో పాటు, ఓఆర్ఎస్, మెడికల్ కిట్లు ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద దివ్యాంగ విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా సెంటర్ కు 3,4 వీల్ చైర్ ల చొప్పున ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..సెంటర్లలో అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేదా అని ముందుగా విజిట్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రశ్నపత్రాలను సేఫ్ కస్టడీ లో ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలని డీఆర్వో ను ఆదేశించారు.. జిల్లా స్థాయిలో ఒక హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ డీఆర్వో ను ఆదేశించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆదేశించిన విధంగా నీట్ జఉ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, నోడల్ అధికారి పాయల్ ప్రియదర్శిని, డిఎస్పీ బాబు ప్రసాద్, అదనపు డిఎంహెచ్వో డా.భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు..

## రాయలసీమలో మారుతున్న రాజకీయ పరిస్థితులు

తిరుపతి, ఏప్రిల్ 28, ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ మళ్లీ పుంజుకుంటున్నట్లు కనిపిస్తుంది. గత ఎన్నికల్లో కోల్పోయిన స్థానాలను తిరిగి నిలబెట్టుకునే దిశగా ఫ్యాన్ పార్టీ అడుగులు వేస్తుంది. అయితే అన్ని ప్రాంతాల్లో కాదు. ప్రస్తుతం రాయలసీమలో మాత్రం వైసీపీ బలం క్రమంగా పెరుగుతున్నట్లు అనేక విశ్లేషణలు వెలువడుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఏడాదిలోనే రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో సీన్ ఛేంజ్ అయినట్లు కనిపిస్తుంది. ఇందుకు అనేక కారణాలున్నాయి. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుపర్చకపోవడంతో పాటు ఆధిపత్య పోరు రాయలసీమలో నేతల మధ్య ఎక్కువగా కనిపిస్తుంది. అదే కూటమి పార్టీ విజయానికి ఇబ్బందికరంగా మారుతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. గత ఎన్నికల్లో... రాయలసీమలో నాలుగు జిల్లాలున్నాయి. చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 52 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇందులో నాలుగు జిల్లాల్లో కేవలం ఏడు చోట్ల మాత్రమే గత ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించింది. జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా అయిన కడపలోనూ కేవలం మూడు స్థానాల్లోనే గెలిచింది. అనంతపురం జిల్లాలో పథ్నాలుగు నియోజకవర్గాలుంటే ఒక్క స్థానంలోనూ గెలవలేదు. కర్నూలు జిల్లాలో పన్నెండు స్థానాల్లో ఉంటే వైసీపీ రెండు స్థానాల్లోనే విజయం సాధించింది. చిత్తూరు జిల్లాలో పథ్నాలుగు స్థానాలుంటే కేవలం వైసీపీ రెండు స్థానాలకే పరిమితమయింది. మిగిలిన పన్నెండు స్థానాలను కూటమి గెలుచుకుంది. కూటమి పార్టీలు గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ, జనసేన, బీజేపీ కలసి పోటీ చేయడంతో పాటు అందరూ కలసి సమన్వయంతో పనిచేయడం కూడా గత ఎన్నికల్లో గెలుపునకు కారణంగా చెబుతున్నారు. అయితే మంత్రి పదవుల దగ్గర నుంచి నామినేటెడ్ పోస్టుల వరకూ కూటమి నేతల్లో అసంతృప్తి పెరిగిందంటున్నారు. అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నప్పటికీ నేతల మధ్య కీచులాటలు ప్రతి నియోజకవర్గంలో కనిపిస్తున్నాయి. మూడు పార్టీల నేతలకు నియోజకవర్గాల్లో పొసగడం లేదు. తమ వల్లనే గెలుపు సాధ్యమయిందని నమ్మిన నేతలు ఎన్నికల ఫలితాల తర్వాత తమ వారికి అన్యాయం చేసి వేరే వారికి, ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. అమరావతికి ఇక మంచి రోజులేనట నలభై నియోజకవర్గాల్లో...

దీంతో రాయలసీమలోని దాదాపు నలభై నియోజకవర్గాల్లో కూటమి నేతలకు మధ్య యుద్ధం నేరుగానే జరుగుతుంది. ఒకరినొకరు సహకరించుకునే పరిస్థితి కనిపించడం లేదు. తాము సీట్లను త్యాగం చేసి కూటమి పార్టీలకు కట్టబెట్టినా వారు కేర్ చేయడం లేదన్న భావన అన్ని పార్టీల్లో నెలకొంది. దీంతో నియోజకవర్గాల్లో కూటమికి కష్టాలు మొదలయ్యాయంటున్నారు. ఇక ఎమ్మెల్యేలపై కూడా ఏడాది కాలంలోనే వ్యతిరేకత పెరగడం కూడా రాయలసీమలోనే ఎక్కువగా జరుగుతుందంటున్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి కలసి రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేసినా ఇక్కడ మాత్రం నేతలు ఒకరినొకరు సహకరించుకునే పరిస్థితి లేదని అధికార పార్టీ నేతలే అంగీకరిస్తున్నారు. మరోవైపు జగన్ పట్ల సానుభూతి కూడా క్రమంగా పెరుగుతుండటంతో రాయలసీమలో వైసీపీకి కొంత అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని

## చేజారుతున్న మున్సిపల్ పీఠాలు

అనంతపురం, ఏప్రిల్ 28, ఏపీలో ఉన్న మున్సిపల్ పీఠాలన్నీ ఒక్కొక్కటిగా కదిలిపోతూ కూటమిఖాతాలో చేరిపోతున్నాయి. అలా వైసీపీ మున్సిపల్ పీఠాలను చేతులారా చేజార్చుకుంటోంది. అధికారం ఉన్నప్పుడు స్థానిక సంస్థల్లో గెలవడం ఈజీనే అనుకున్న వైసీపీకి..అధికారంలో కోల్పోయిన తర్వాత వాటిని నిలబెట్టుకోవడం కష్టమవుతుం దట. రాష్ట్రంలో వరుసగా మున్సిపాల్టీలను చేజార్జుకుంటున్న వైసీపీ..తాజాగా శ్రీసత్యసాయి జిల్లా కదిరి మున్సిపాల్టిని కూడా చేజార్చుకుంది.నిన్నటి వరకు ఇక్కడ తిరుగులేని ఆధిక్యంతో ఉన్న మున్సిపల్ ఛైర్ పర్సన్ నజీమున్నీసా..ఇప్పుడు మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ అయ్యారు. భారీ ఆధిక్యం ఉండి కూడా?వైసీపీ బలహీనతలు, ప్రస్తుతం అక్కడున్న ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ దూకుడు కలగలిపి. కొంపముంచిందన్న టాక్ జిల్లా రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది.కదిరి మున్సిపాల్టీలో 36 మంది కౌన్సిలర్లు ఉన్నారు. ఇందులో వైసిపి 31 స్థానాల్లో గెలవగా, టిడిపి 5 స్థానాల్లో విజయం సాధించింది. సార్వత్రిక ఎన్నికల ముందే వైసిపికి చెందిన ఐదుగురు, ఒక ఇండిపెండెంట్ కౌన్సిలర్ టిడిపి గూటికి చేరారు. దీంతో మున్సిపల్ కౌన్సిల్లో టిడిపి బలం 11కి పెరిగింది. వైసిపికి 25 మంది మద్దతు ఉండగా వీరిలో 14మంది తిరుగుబాటు జెండా ఎగురవేశారుదీనికి ప్రధానమైన కారణంగా ఛైర్ పర్సన్ నజీమున్నీసా, ఆమె భర్త వ్యవహార తీరే అని అంతా అనుకుంటున్నారట. ఛైర్ పర్సన్ అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదంటూ సొంత పార్టీ కౌన్సిలర్లే అనేకసార్లు బహిరంగ విమర్శలు చేశారట. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంతో ఛైర్ పర్సన్ పై మరింత స్వరాన్ని పెంచారట. అంతే కాకుండా ఆమె రెండున్నరేళ్లకు పదవి నుంచి దిగి మరొకరికి అవకాశం ఇవ్వాల్సి ఉంది. కానీ అలా చేయకపోవడంతో స్వపక్షంలోనే విపక్షం తయారైందట.వైసీపీలో ఇంత గందరగోళ పరిస్థితులు ఉంటే ఇక్కడ సమన్వయకర్తగా ఉన్న మక్బూల్ ఏ మాత్రం పట్టించుకోలేదట. ఆయనపై కొన్ని భూ వివాదాలు ఉండడంతో కేసులు కూడా నమోదు కావడంతో అప్పటినుంచి అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారట. సరిగ్గా వైసీపీకి ఉన్న ఈ మైనస్సే కూటమికి బాగా కలిసొచ్చిందట. తెర వెనుక ఎమ్మెల్యే కందికుంటే ఈ మొత్తం వ్యవహారాన్ని నడిపించారట.కౌన్సిలర్లను క్యాంపుకు తరలించి..పక్కా వ్యూహంతో కథ నడిపించి..చివరకు ఛైర్ పర్సన్ ను దించి వేశారట. మొత్తం 25 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాణానికి హాజరుకాగా..వైసీపీ చైర్ పర్సన్ పక్షాన నిలబడిన 11 మంది గైర్హాజరయ్యారు. 25 మంది ఛైర్ పర్సన్ కు వ్యతిరేకంగా ఓటు వేయడంతో ఆమె పదవి నుంచి కోల్పోయారు. అయితే త్వరలోనే మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనుంది. వీటిని కూడా కైవసం చేసుకునేందుకు కూటమి పావులు కదుపుతోందట.వైసీపీ వైఫల్యాల కారణంగానే ఇక్కడ ఛైర్ పర్సన్ పీఠం చేజారిందంటూ జిల్లా రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎమ్మెల్యే కందికుంట లాంటి బలమైన నేత వేస్తున్న వ్యూహాలు చూసైనా వైసీపీ అధిష్టానం జోక్యం చేసుకొని ఉంటే బాగుండేదన్న టాక్ విన్పిస్తోంది. ఏది ఏమైనా వైసీపీ నుంచి మరో మున్సిపాల్టీ చేజారిపోయింది.ఇప్పటికే రాష్ట్రావ్యాప్తంగా మెజార్టీ మున్సిపాలిటీలను తన ఖాతాలో వేసుకున్న కూటమి?రాబోయే రోజుల్లో మిగిలిన మున్సిపల్ పీఠాలను కూడా తన ఖాతాలో కలిపేసుకునేందుకు ఇప్పటినుంచే ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ రాజకీయ వ్యూహాలకు పదును పెడుతోందట. మరి మిగిలిన మున్సిపల్ పీఠాలనైనా వైసీపీ కాపాడుకుంటుందా లేక వాటిని కూడా అప్పనంగా అప్పగించేస్తుందా అనేది చూడాలి.

## నెల్లూరు టీడీపీలో అసంతృప్తి తమ్ముళ్లు

నెల్లూరు,ఏప్రిల్ 26 నెల్లూరు టిడిపిలో అసంతృప్తులు ఉన్నాయా సీనియర్లకు గౌరవం లభించడం లేదా? వైసీపీ నుంచి చేరిన వారి హవా కనిపిస్తోందా సీనియర్ నేతల్లో అసంతృప్తికి అదే కారణమాఅంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. 2024 ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలో స్పష్టమైన హవా కనబరిచింది టిడిపి కూటమి. పదికి పది స్థానాలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీకి అండగా నిలిచిన జిల్లా..యూటర్న్‌తీసుకుంది. కనీసం ఉనికి చాటుకోలేకపోయింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అయితే అంది వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతోంది టిడిపి. ఆ పార్టీ సీనియర్లలో అసంతృప్తి ప్రారంభమైందన్న టాక్ వినిపిస్తోంది.తెలుగుదేశం పార్టీ గెలుపోటములతో సంబంధం లేకుండా.. ఆ పార్టీకి అండగా నిలబడ్డారు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు సైతం ఆయన కొనసాగుతూ వచ్చారు. పార్టీఆవిర్భావం నుంచి సేవలు అందిస్తున్నారు. 2014లో సైతం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఓడిపోయారు. ఎమ్మెల్సీగా ఉన్న ఆయనకు మంత్రి పదవి ఇచ్చి గౌరవించారు చంద్రబాబు. కానీ 2024ఎన్నికల్లోమాత్రంఎమ్మెల్యేగా గెలిచిన సోమిరెడ్డికి అవకాశం ఇవ్వలేదు. జిల్లా నుంచి నారాయణ, ఆనం రామనారాయణరెడ్డిలకు మాత్రమే మంత్రి పదవులు ఇచ్చి.. సోమిరెడ్డి విషయంలో ఎటువంటి అవకాశం కల్పించలేదు.మరోవైపు జిల్లాలో ఎంపీ వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట బాగా చెల్లుబాటు అవుతోంది. 2024 ఎన్నికలకు ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలో చేరారు వేంరెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సరైన గౌరవం దక్కకపోవడంతో వేంరెడ్డి టిడిపిలోకి వచ్చారు. ఆయనకు నెల్లూరు ఎంపీ టికెట్ ఇచ్చారు. ఆయన భార్య ప్రశాంతి రెడ్డికి కోవూరు టికెట్ ఇచ్చారు. వారిద్దరూ గెలవడంతో పాటు జిల్లాలో మిగతా అభ్యర్థుల గెలుపు కోసం పోరాటం చేశారు. జిల్లాలో పదికి పది సీట్లు రావడానికి వేం రెడ్డి కారణం. అందుకే చంద్రబాబు ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే అది టిడిపి శ్రేణులకు మింగుడు పడడం లేదు.ఎన్నికల కు ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలో చేరారు ఆనం రామనారాయణరెడ్డి. ఎమ్మెల్యేగా గెలవడంతో ఆయనకు మంత్రి పదవి ఇచ్చారు చంద్రబాబు. ఇంకోవైపు వైసీపీ నుంచి టిడిపిలో చేరిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన మాట సైతం చెల్లుబాటు అవుతుంది. పనులు, నిధుల విషయంలో ఎనలేని ప్రాధాన్యం దక్కుతోంది. సహజంగానే ఇది టిడిపి సీనియర్లకు ఎంత మాత్రం మింగుడు పడడం లేదు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచామని వారు చెబుతున్నారు.

## విశాఖపట్నం నగర మేయర్గా పీలా శ్రీనివాసరావు ప్రమాణస్వీ కారం

విశాఖపట్నం,విశాఖ నగర మేయర్గా పీలా శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమం జీవీఎంసీ కార్యాలయంలో భారీ ఉత్సాహం మధ్య జరిగింది. మేయర్గా పీలా శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కూటమి నేతలు, కార్య కర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యాలయం వద్ద కోలాహల వాతావరణం నెలకొంది. మేయర్కు శుభాకాంక్షలు తెలపడానికి వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, స్థానికులు కూడా వచ్చారు.జీవీఎంసీ సమావేశంలో కోరం సరిపోవడంతో మేయర్ అభ్యర్థిగా కూటమి అభ్యర్థి పేరు పీలా శ్రీనివాస్ ను ఎమ్మెల్యే వంశీకృష్ణ బలపరిచారు. బీజేపీ నుంచి ఎన్డీయే అభ్యర్థిగా పీలా శ్రీనివాస్ ను సెకండ్ ప్రాపోజ్ బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు చేసారు. దాంతో మేయర్ గా పీలా శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ప్రకటించారు.

# పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ఆడిట్ చేయాలి

## బకాయి వేతనాల చెల్లింపునకు కృషి చేస్తాం

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు, ఏప్రిల్ 28 (శ్రీచక్ర): నగరపాలక సంస్థలో పనిచేస్తున్న 24 మంది పారిశుద్ధ్య కార్మికుల ఆరు నెలల వేతనాలు మూడేళ్ల నుండి పెండింగ్లో ఉన్నాయి, వాటిని మంజూరు చేయండి' అంటూ కేఎంసి వర్కర్స్ యూనియన్ నాయకులు వై.వి. రమణ, ఎం.వి. నారాయణల విజ్ఞాపనకు స్పందించిన కమిషనర్ యస్.రవీంద్ర బాబు, వేతనాల చెల్లింపునకు కృషి చేస్తామని హామీనిచ్చారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కేఎంసిడబ్ల్యూయూ నాయకులు, కార్మికులు కమిషనర్ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. కాగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్ష అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు. వచ్చిన అర్జీల్లో కొన్ని రిచ్మండ్ హోమ్స్ నందు పార్కు స్థలాన్ని అభివృద్ధి చేయాలని, చిన్నారుల కోసం ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని స్థానికులు పి.వి.రామరాజు విన్నవించారు. స్టాంటన్పురం నందు రహదారిను ఆక్రమించి, బోరు, కట్టెల పొయ్యి పెట్టి, మురుగునీరు మురుగు కాలువలో వెళ్ళనీయకుండా అడ్డంకిగా పెట్టారని స్థానికులు మరియమ్మ ఫిర్యాదు చేశారు. వీకర్ సెక్షన్ కాలనీ నందు వీధి దీపాలు వెలగడం లేదని, రాత్రి సమయంలో అటువైపు పోయేందుకు కష్టంగా ఉందని స్థానికులు డి.చిన్న చంద్రయ్య, రాజు, రాములమ్మ తదితరులు విన్నవించారు.

## విద్య వైద్యం పేదలకు అజ్ఞానంతో దూరంలో ఉన్నాయి

## కష్టం అనుకోకుండా ఇష్టపడి చదవాలి



కర్నూలు, ఏప్రిల్ 28 (శ్రీచక్ర): ప్రైవేటు పాఠశాలలలో విద్య, ప్రైవేటు హాస్పిటల్ లో వైద్యం పేద మధ్యతరగతి కుటుంబాలకు అందనంత దూరంలో ఉన్నాయని రోజా మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత తెలిపారు. సోమవారం కర్నూల్ నగరంలోని 48వ వార్డు రోజా వీధిలో పదవ తరగతి చదువుతున్న మీసాల తరణి ప్రియ పదవ తరగతిలో ఫస్ట్ గ్రేడ్ మార్కు లుగా 544 తెచ్చుకోవడంతో మీసాల తరణి ప్రియ కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి పిల్లలు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులతో భవిష్యత్తుని బంగారు భవిష్యత్తుగా మార్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రోజా మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలలో ఫీజులను ఖరారు చేస్తూ 53 54 జీవోల ప్రకారం ఆరు నుంచి పదవ తరగతి వరకు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 18000, మున్సిపాలిటీలలో 15000, పంచాయతీ పరిధిలో ఉన్న ప్రైవేటు పాఠశాలలలో 12000 ఏడాదికి ఒక విద్యార్థి నుంచి తీసుకోవాలని అంతకన్నా ఎక్కువ తీసుకోరాదని 53 54 జీవోలు చెబుతున్న పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల దేవదాస్, చిన్నఆంధ్రయ, జూజం గోవిందు, జగ్గుల రామేశ్వరి విశ్వదిరామ్ పాల్గొన్నారు.

## వ్యక్తుల స్వలాభం కోసం మమ్ములను బలి చేయవద్దు.. రత్న పల్లె గ్రామ ప్రజలు

వెల్దుర్తి ఏప్రిల్ 28 (శ్రీ చక్ర) : వ్యక్తుల స్వలాభముల కోసం మమ్ములను బలి చేయవద్దని రత్న పల్లె గ్రామానికి చెందిన గ్రామ ప్రజలు నాయకంటి ఎల్లయ్య, నాయకంటి నాగమద్ది, నాయకంటి ఎర్ర పుల్లన్న లు పేర్కొంటున్నారు. రత్నపల్లి గ్రామంలో కొందరు వ్యక్తులు రాజకీయ స్వలాభాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలుపుతున్నారు. కొంతమంది అధికార పార్టీలో ఉంటూ ప్రతిపక్ష పార్టీలతో చేతులు కలిపి రత్న పల్లె గ్రామంలో గొడవలు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని గ్రామ ప్రజలు తెలిపారు. ఉపాధి పనులలో కులమతాలకు అతీతంగా చేసుకుంటున్నామని గ్రామ ప్రజలు తెలిపారు. రత్నపల్లె గ్రామం గురించి ఓ పత్రిక విలేఖరి వన్ సైడ్ మద్దతుగా తెలుపుతూ పత్రికలలో ప్రచురించడం ఇంతవరకు సమంజసమని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. ఉపాధి హామీ పనులలో నిజంగా తప్పులు ఉంటే క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలన చేసుకోవచ్చని ఉపాధి కూలీలు తెలిపారు. లేనిపోని వార్తలు రాసి ఉపాధి కూలీల కడుపు కొట్టడం సరైనది కాదని తెలుపుతున్నారు. ఇలాగే కొనసాగితే రత్న పల్లె గ్రామ ప్రజలు తిరుగుబాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని శ్రీ చక్ర న్యూస్ కు తెలపడం జరిగింది



## ప్రజల సమస్యలను ఓపిగ్గా వినాలి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






కర్నూలు, ఏప్రిల్ 28 (శ్రీచక్ర): పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యంగా పరిష్కారం అయ్యాయా లేదా అని ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు... సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) లో భాగంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందని, ఇందుకు సంబంధించి పోలీస్ శాఖలో 1400, డిఆర్ఓ వద్ద 1100, ఏడి సర్వేయర్ వద్ద 540, డ్వామా పిడి వద్ద 50, హౌసింగ్ పిడి వద్ద 67, వ్యవసాయ శాఖ వద్ద 79, డిఎంహెచ్ఓ వద్ద 97 పెండింగ్ ఉన్నాయని, అలాగే కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ ల వద్ద కూడా ఎక్కువ సంఖ్యలో అర్జీల ఆడిట్ పెండింగ్ ఉందని, త్వరితగతిన వీటిని ఆడిట్ చేసి పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రభుత్వ సేవలకు సంబంధించి సివిల్ సప్లైస్, అన్న క్యాంటీన్, రెవెన్యూ, సర్వే, వైద్యం, మైనింగ్ తదితర శాఖల మీద ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ (సిటిజన్ ఫీడ్ బ్యాక్) తీసుకుంటున్నారని, ఇందుకు సంబంధించి మొదటి సారి ఫిర్యాదు వచ్చినపుడు సంబంధిత వ్యక్తిని పిలిపించి మాట్లాడాలన్నారు.. రెండు సార్లు రిపీట్ ఐతే జాయింట్ కలెక్టర్, మూడు సార్లు అయితే జిల్లా కలెక్టర్ మాట్లాడతారన్నారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఫీడ్ పై మండలాల వారీగా సమీక్షలు నిర్వహించి,.లోపాలు ఏవైనా ఉంటే సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో అధికారులు ప్రజలతో ఏ విధంగా మాట్లాడుతున్నారు, ప్రజల సమస్యలను ఓపికతో వింటున్నారా లేదా అని వివరాలు తీసుకుంటున్నారని, మద్దికెర, హాలహర్వి, వెల్దుర్తి మండలాల తహసీల్దార్ లు ప్రజల సమస్యలు ఓపిగ్గా వినలేదని ప్రజలు ఫిర్యాదు చేశారన్నారు..అలాగే ఫిర్యాదుల పరిష్కారంలో గోనెగండ్ల , మద్దికెర, హాలహర్వి, కర్నూలు అర్బన్ మండలాలు వెనుకబడి ఉన్నాయన్నారు.. ఈ అంశాల పై సమీక్షలు ఎప్పటికపుడు నిర్వహించుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ, సెట్కూరు సీఈఓ ను ఆదేశించారు... అధికారులు ప్రజలతో బాగా మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేసి, వారి నుండి సానుకూల స్పందన పొందేలా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 25, కర్నూలు ఆర్డీఓ వద్ద 24, పత్తికొండ ఆర్డీఓ వద్ద 11, డిఆర్డిఏ పిడి వద్ద 6, సర్వే ఏడి వద్ద 4, అటవీశాఖ, సివిల్ సప్లైస్, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ఒక్కొక్క అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సునయన ఆడిటోరియంలో కలెక్టర్ వేదిక పై నుండి కిందకు దిగి వచ్చి విభిన్న ప్రతిభావంతుల నుండి, సునయన ఆడిటోరియం బయట అర్జీ దారుల నుండి వినతులను స్వీకరించారు.. వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు

# ఈ నెల30 తేదీ కామన్ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్


**పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబడవు కామన్ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ**





కర్నూలు ఏప్రిల్ 28 (శ్రీచక్ర): కామన్ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ నిర్వహణకు పగడ్బందిగా ఏర్పాట్లు చేయాలని డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఈనెల 30 వ తేదీన నిర్వహించే కామన్ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా రెవిన్యూ అధికారి సి.వెంకటనారాయణమ్మ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈ నెల 30 వ తేదిన నిర్వహించే కామన్ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కర్నూలు జిల్లా కేంద్రంలో 12 సెంటర్లల లో 4584 మంది, ఆదోని లోని 10 సెంటర్లలో 2768 మంది మొత్తం 22 సెంటర్లలో 7352 మంది విద్యార్థులు హాజరవుతున్నారని అన్నారు. ఈ పరీక్షలు ఉదయం 11 గంటల నుంచి 1 గంట వరకు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబడవని అన్నారు,ఏపీ ఎస్పీడీసీఎల్ వారు పరీక్ష కేంద్రాల్లో కరెంటు అంతరాయం లేకుండా చూడాలని, పోలీసు అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ వారు పరీక్ష కేంద్రాల వద్ద త్రాగు నీటి సదుపాయం కలిగించాలని, వైద్య ఆరోగ్యశాఖ వారు పరీక్ష కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అవసరమైన ప్రథమ చికిత్స కు సంబంధించిన మెడిసిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని డిఆర్ఓ సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో విజయశ్రీ, పాలిటెక్నిక్ ఎగ్జామినేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఓ శ్రీధర్ , కర్నూలు రూరల్ తహశీల్దార్ రమేష్ బాబు, అర్బన్ తహశీల్దార్ వెంకటలక్ష్మి, ఏపీఎస్పీడీసీఎల్ సిబ్బంది, పోలీస్ శాఖ వారు, వైద్య ఆరోగ్యశాఖ వారు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు పంట నష్టపరిహారం,అన్నదాత సుఖీభవ నిధులు అందేది ఎన్నడో....?,





ఎమ్మిగనూరు,ఏప్రిల్,28 (శ్రీ చక్ర): కర్నూలు జిల్లాలోని 2024వ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో పూర్తిగా వర్షాలు లేక దెబ్బతిన్న పత్తి పంటలను కొన్ని మండల కేంద్రాలలో గుర్తించిన కేంద్ర వ్యవసాయ శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాధికారులు, దెబ్బతిన్న పత్తి పంటలను పరిశీలించి నివేదికను తయారు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పూర్తిగా వర్షాలు లేక దెబ్బతిన్న పత్తి పంటకు కేంద్ర,,రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా అధికారులు నివేదికలు పంపిన కూడా వాటిని దేఖాతారం చేస్తూ అన్నదాతలకు వర్షాలు లేక పూర్తిగా దెబ్బతిన్న పత్తి పంటకు నష్టపరిహారం ఇవ్వండి మహా ప్రభు అని రైతులు మొరపెట్టుకున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో చలనం లేకపోవడంతో అన్నదాతలు ఆశలన్నీ ఆవిరి అయిపోయాయి. 2024 సంవత్సరం ఖరీఫ్ సీజన్లో పూర్తిగా వర్షాలు లేక దెబ్బతిన్న పత్తి పంటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంట నష్టపరిహారం ఇవ్వకుండా రైతులకు అందరికీ శఠగోపం పెట్టి రైతు ప్రభుత్వం అని చెప్పే కూటమి ప్రభుత్వం పై అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అబద్ధపు మాటలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాది పాలన అయిపోయినా కూడా అన్నదాతలకు చేసిందేమీ లేదు ఒరిగిందేమీ లేదని అన్నదాతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎప్పటికప్పుడు ఏ సంవత్సరంలో ఆ సంవత్సరం నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఇస్తామని చెప్పి, ఖరీఫ్ సీజన్ ముగిసి ఏడాది అయిపోయినా కూడా మరో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన కూడా ఇప్పటివరకు ఏడాది క్రితం ఖరీఫ్ సీజన్లో పంట నష్టపోయిన రైతులకు వర్షాలు లేక పత్తి పంటలన్నీ పూర్తిగా దెబ్బతినడంతో అన్నదాతలు చేసేది లేక పంట నష్ట పరిహారం కోసం ఎదురుచూస్తున్న అన్నదాతల కళ్లన్నీ వాపెక్కిపోతున్నాయి. కానీ ప్రభుత్వమేమో పంట నష్టపరిహారం నిధులు మంజూరు చేయకుండా అన్నదాతలను ఇప్పటివరకు పట్టించుకున్న పాపాన పోలేదు. అదేవిధంగా రైతులకు ఏడాదికి ఒకసారి అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సయానికి ఏడాదికి 20, 000 రూపాయలు ఇస్తామని చెప్పి అబద్ధపు మాటలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి అన్నదాతలు, మహిళలు త్వరలోనే తగిన విధంగా బుద్ధి చెబుతామని గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. అధికారంలోకి రాకముందు కూటమి ప్రభుత్వం రైతులకు కళ్ళు,బొల్లి మాటలు చెప్పి ఓట్లు దండుకున్న కూటమి ప్రభుత్వంపై అన్నదాతలు,మహిళలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన అయిపోయినా కూడా ఇప్పటివరకు అన్నదాతలకు "అన్నదాత-సుఖీభవ" డబ్బులను జమ చేయలేక ఏదో రైతులు గురించి సొల్లు కబుర్లు చెప్పి ఘరానా మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి త్వరలోనే తగిన బుద్ధి చెబుతామని రైతులు,మహిళలు ఆవేదన వ్యక్తం పరుస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పాలన అయిపోయినా కూడా ఇప్పటివరకు రైతులకు చేసిందేమీ లేదు, చూసిందేమీ లేదని, ప్రభుత్వం నుండి ఇప్పటివరకు రైతులకు ఒక్క రూపాయి కూడా డబ్బులు జమ చేయకపోవడంపై అన్నదాతలు,మహిళలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం కాదని తేటతెల్లమైందనీ, ఏడాది పాలన ముగిసిన కూడా రైతులకు పంట నష్ట పరిహారం కానీ, రైతు భరోసా డబ్బులు కానీ జమ చేయకుండా కళ్ళు బొల్లి మాటలు చెప్పి కాలయాపన చేస్తున్నారే తప్ప రైతులకు చేసి చూపించిందేమీ లేదని గ్రామీణ ప్రాంత రైతులు తీవ్ర ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులయితే మాకు ఈ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన అయిపోయి అధికారంలోకి వచ్చిన కూడా ప్రభుత్వం నుండి ఏ ఏ ఒక్క రూపాయి నష్టపరిహారం డబ్బులు కానీ,పెట్టుబడి సాయం డబ్బులు కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా తినలేదని అన్నదాతలు, మహిళలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.



# సమన్వయంతో పనిచేసి సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**శాఖల వారీగా నివేదికలు సిద్ధం చేయండి.**
**ఆత్మకూరులో అధికారులతో సమీక్షించిన మంత్రి ఆనం**
**ప్రాథమికంగా సీఎం రూట్ మ్యాప్ ను ప్రకటించిన మంత్రి ఆనం.**





ఆత్మకూరు.ఏప్రిల్ 28 శ్రీ చక్ర.జిల్లా, మండల స్థాయి అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆత్మకూరు పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. సోమవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో మంత్రి ఆనం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు మే 1వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఆత్మకూరులో సీఎం పర్యటిస్తారని చెప్పారు. ఆత్మకూరు బీసీ బాలికల గురుకుల పాఠశాల వద్ద ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ కు చేరుకుని అక్కడి నుంచి నేరుగా 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎం ఎస్ ఎం ఇ పార్కుకు సీఎం చేరుకుంటారని, అక్కడ పైలాన్ ఆవిష్కరణ అనంతరం బస్సులో ఎం ఎస్ ఎం ఈ పార్కును సందర్శిస్తారని చెప్పారు. అక్కడ నుంచి నెల్లూరు పాలెం సమీపంలోని గిరిజన కాలనీ లేదా బీసీ కాలనీకి చేరుకుని నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను సీఎం అందిస్తారని చెప్పారు. ఆ కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి తెలుసుకొని, వారి జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రభుత్వం తరఫున ఆలోచన చేస్తారని చెప్పారు. కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని నారంపేట ఎమ్మెస్ ఎం ఈ పార్క్ నుంచి పింఛన్లు పంపిణీ చేసే కాలనీకి మధ్యలో ఎక్కడైనా భవన నిర్మాణ కార్మికులు పనిచేస్తూ ఉంటే వారితో సీఎం నేరుగా మాట్లాడతారని, వారి యోగక్షేమాలు తెలుసుకుని వారికి మరింత మెరుగైన సంక్షేమం అందించేందుకు కృషి చేస్తారని చెప్పారు. అనంతరం ఆత్మకూరు జిల్లా స్థాయి ఆసుపత్రిని సీఎం సందర్శించి రోగులతో మాట్లాడతారని చెప్పారు. ప్రస్తుతం ఉన్న వంద పడకల ఆసుపత్రిని 150 పడకు పెంచుతూ గతంలో ఉత్తర్వులు ఇవ్వగా నేడు సీఎం గారు అదనపు భవన నిర్మాణానికి 16 కోట్లు మంజూరు చేస్తూ ఇచ్చే అవకాశం ఉందని మంత్రి చెప్పారు. ఆసుపత్రికి సంబంధించిన పూర్తిస్థాయి నివేదిక సిద్ధంగా ఉంచుకోవాలని డిఎంహెచ్వో కు సూచించారు. అనంతరం ఆత్మకూరు పట్టణంలోని రవితేజ కళ్యాణమండపం సమీపంలో ఎంపిక చేసిన ప్రైవేట్ లేఔట్ స్థలంలో ఏర్పాటుచేసిన ప్రజా వేదికలో సీఎం పాల్గొంటారని చెప్పారు. చివరిగా బీసీ రెసిడెన్షియల్ కళాశాల భోజన శాల సమీపంలో ఏర్పాటుచేసిన వేదిక వద్ద కార్యకర్తలతో ముఖ్యమంత్రి సమావేశమై పార్టీ బలోపేతానికి కార్యకర్తల సలహాలు సూచనలు తీసుకుంటారని చెప్పారు. సుమారు 300 మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. అనంతరం సమీపంలోని హెలిపాడ్ కు చేరుకుని విజయవాడ చేరుకుంటారని మంత్రి చెప్పారు. సీఎం హెలిప్యాడ్ కు చేరుకున్నప్పటి నుంచి పర్యటన ముగిసేంతవరకు పరిశ్రమలు, ఎం ఎస్ ఎం ఈ శాఖల మంత్రులు, జిల్లాకు చెందిన మంత్రి నారాయణ, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు సీఎం కార్యక్రమాల్లో పాల్గొంటారని మంత్రి చెప్పారు. సీఎం పర్యటించే ఆంజనేయస్వామి గుడి నుంచి రవితేజ కళ్యాణమండపం వరకు రోడ్డును పూర్తిగా మూసి వేస్తున్నామని మంత్రి చెప్పారు. ప్రజా వేదిక వద్దకు చేరుకునేవారు ఆత్మకూరు టౌన్ లో నుంచి రవితేజ కళ్యాణమండపం పక్కన ఉన్న రోడ్డు ద్వారా చేరుకోవాలని చెప్పారు. అధికారులందరూ తమ శాఖలకు సంబంధించిన నివేదికను సిద్ధం చేసుకుని ఉండాలని, ఎటువంటి పొరపాట్లు లేకుండా వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. సోమశిల హై లెవెల్ కెనాల్, సోమశిల ఆప్రాన్ ఇతర మరమ్మత్తు పనులు, సోమేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి పనులు గురించి ఇరిగేషన్ అధికారులు, సంగం బ్యారేజ్ నుంచి నేషనల్ హైవే కి కనెక్టివిటీ కోసం ఆర్ అండ్ బి అధికారులు, విక్రమ సింహపురి ఆధ్వర్యంలో ఆత్మకూరులో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు విక్రమ సింహపురి యూనివర్సిటీ అధికారులు, నెల్లూరు పాలెం వద్ద నగరవనం ఏర్పాటుకు అటవీశాఖ, పది ఎకరాల్లో క్రీడా వికాస కేంద్రం ఏర్పాటుకు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, స్టేట్ హైవేని ఎన్ హెచ్ ఐ వి గా మార్చేందుకు నేషనల్ హైవే అధికారులు నివేదికలు సిద్ధం చేసుకుని ఈనెల 30 తేదీల్లోగా తనకు అందజేయాలని మంత్రి ఆదేశించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 50 ఎం ఎస్ ఎంఈ పార్కులను ముఖ్యమంత్రి ఆత్మకూరు నుంచే ప్రారంభిస్తారని, ఆత్మకూరు ఎంఎస్ఎంఈ పార్కు వద్ద అనేక పరిశ్రమలు ఏర్పాటవుతాయన్నారు. ఇప్పటికే నారంపేట ఎంఎస్ఎంఈ పార్క్ వద్ద విద్యుత్ లైన్లు, రోడ్లు మొదలైన పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. నీటి సరఫరా కోసం కూడా చర్యలు చేపట్టినట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఎం ఎస్ ఎం ఈ పార్కులను ఆత్మకూర్ నుంచి ప్రారంభించడం ఈ ప్రాంత ప్రాధాన్యత అర్థమవుతుందని మంత్రి చెప్పారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్ పిడుగురాళ్ల వరకు పనులు పూర్తయ్యాయని, మన జిల్లాకు సంబంధించి మూడు గ్రామాల్లో భూసేకరణ సమస్య అనడంతో కలెక్టర్ రైతులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారని మంత్రి చెప్పారు. ఈ సమావేశంలో ఆర్డీవో పావని, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, ఆర్ అండ్ బి ఎస్ ఈ గంగాధర్ , హౌసింగ్ పీడీ వేణుగోపాల్, డిఆర్డిఏ పిడి నాగరాజుకుమారి, తెలుగంగ ఎస్ ఈ రాధాకృష్ణారెడ్డి, తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ హుస్సేన్ సాహెబ్, డిఎంహెచ్వో సుజాత, ఆసుపత్రి సూపరింటెండెంట్ శేషారత్నం, మెప్మా పీడీ రాధమ్మ , పరిశ్రమల శాఖ జీఎం మారుతి ప్రసాద్, నియోజకవర్గ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోట లో బార్ అసోసియేషన్ ఎన్నికలు అధ్యక్షుడుగా ఎన్.మధుసూదన్ రావు,,.ఉపాధ్యక్షుడుగా అత్తికాయల.మోహన్,,.




కోట ఏప్రిల్ 28 (శ్రీ చక్ర ): కోట మండలం సివిల్ జడ్జి కోర్టులో మొదటిసారిగా న్యాయవాదులకు బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి.ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎన్నికల అధికారి ఎల్.రామచంద్రా రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.అయితే ఈ ఎన్నికల్లో ఎన్.మధుసూదన్ రావు, టి.మహేష్ లు ప్రెసిడెంట్ లుగా పోటీలో నిలబడ్డారు.ఈ పోటీలో నాలుగు ఓట్ల మెజారిటీతో ప్రెసిడెంట్ గా ఎన్. మధుసూదన్ రావు ఎంపికయ్యారు.అదేవిధంగా అత్తికాయల.మోహన్ వైస్ ప్రెసిడెంట్ గా నాలుగు ఓట్ల మెజారిటీతో ఎన్నుకున్నారు.అనంతరం సెక్రటరీ గా ఎస్. వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జనరల్ సెక్రటరీగా పి.వి.రమణ,ట్రెజరర్ గా ఆర్ కాటయ్య,ఈ సి మెంబర్లుగా ఎమ్. సూర్యా,పి సాగర్ లను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది.ఈ ఎన్నికల్లో సీనియర్ న్యాయవాది ఎల్. రామచంద్రారావు ఎన్నికల అధికారిగా వహించారు.దీనితో ఎంపికైన వారికి పూలమాలలు,శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు

## పొదుపు రుణాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలి వెలుగు ఏపిఎమ్ ఎస్. అనీలా కుమారి



కోట ఏప్రిల్ 28 (శ్రీ చక్ర): ప్రతి ఒక్కరూ పొదుపు రుణాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏపిఎమ్ అనీలా కుమారి అన్నారు.ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని స్థానిక వెలుగు కార్యాలయం లో వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ అనీలా కుమారి ఆధ్వర్యంలో మండలంలోని వివోఏలు,పొదుపు సభ్యులకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఏపీఎమ్ అనీలా కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అందించే రుణాలను సక్రమంగా సద్వినియోగం చేసుకుని సకాలంలో బ్యాంకుల్లో లావాదేవీలను జరుపుకోవాలని తెలిపారు.అంతేకాకుండా సంఘమిత్ర కమిటీని మార్పు చేయడం జరిగిందన్నారు.అందులో భాగంగా వెలుగు కార్యాలయంలో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కమిటీలో సంఘమిత్ర అధ్యక్షురాలుగా కొండేటి.ముత్యాలమ్మ,కార్యదర్శి షేక్. షర్మిల,కోశాధికారి ఏనుగు దాటి.మల్లేశ్వరి, ఉపాధ్యక్షురాలు ఇండ్ల వెంకటరమణమ్మ,సంయుక్త కార్యదర్శి కారిమేటి.దేవికారాణి లను ఎంపిక చేయడం జరిగిందన్నారు.

## సంఘమిత్ర అధ్యక్షురాలుగా కొండేటి. ముత్యాలమ్మ..,



కోట ఏప్రిల్ 28 (శ్రీ చక్ర): కోట మండలంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో సంఘమిత్ర కమిటీని నూతనంగా మార్పు చేయడం జరిగింది. ఈ సంఘమిత్ర కమిటీ స్థానిక ఏపిఎం అనీల కుమారి ఆధ్వర్యంలో ఎంపిక చేయడం జరిగింది.ఈ కమిటీలో సంఘమిత్ర అధ్యక్షురాలుగా కొండేటి. ముత్యాలమ్మ,కార్యదర్శి షేక్.షర్మిల, కోశాధికారి ఏనుగుదాటి.మల్లేశ్వరి, ఉపాధ్యక్షురాలు ఇండ్ల వెంకటరమణమ్మ, సంయుక్త కార్యదర్శి కారిమేటి. దేవికారాణిలను ఎంపిక చేశామని ఏపిఎమ్ ఎస్. అనీలా కుమారి తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు




కోట ఏప్రిల్ 28 (శ్రీ చక్ర) : కోట మండలం లక్ష్మక్క కండ్రిగ లో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది మోడల్ మేకర్ ఐ శ్రీనివాసులు లు మాట్లాడుతూ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగం గా గ్రామంలో ప్రతి ఇంటి కి వెళ్ళి డేటా సేకరించడం జరుగుతుంది అని ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయడానికి ప్లానింగ్ చేయడం జరుగుతుంది అని అలాగే ( నవధాన్యాలు) చల్లడం వలన లాభాలు ఏటీఎం మోడల్ గురించి చెప్పడం జరిగింది అలాగే ప్రకృతి వ్యవసాయం చేసే శేష చలం జనార్ధన్ అనే రైతులకు సాలవలు కప్పి పూలమాల తో సన్మానించడం జరిగింది హాజరు అయినవారు అగ్రికల్చర్ వి ఏ ఏ దినేష్ అంగన్వాడీ వర్కర్ మండల ఇన్చార్జి పి పద్మ తిఇతీజూబ భాగ్యలక్ష్మి భాగ్యమ్మ, రైతులు హాజరు కావడం జరిగింది

## ప్రభుత్వ పాఠశాల్లో టాపర్లకు అభినందన సత్కారాలు




రామచంద్రపురం, ఏప్రిల్ 28(శ్రీచక్ర)ఇటీవల విడుదలై 10 వ తరగతి ఫలితాల్లో రామచంద్రపురం డివిజన్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సత్కారాలు కోనసీమ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగాయి.ఈమేరకు రామచంద్రపురం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి పి .రామలక్ష్మణమూర్తి అధ్యక్షతన ప్రగతి రామారెడ్డి సౌజన్యంతో రామచంద్ర డివిజన్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన పసుపులేటి వెంకటలక్ష్మి రమ్య 589/600మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలక చెందిన విద్యార్థిని, అలాగే రామచంద్రపురం పిల్లావారి వీదిలో గల మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వెలగల లలిత అభినవ చంద్రహాస 589/600 మార్కులు, అదేవిధంగా బోనం వెంకట భాస్కర శ్రీరామ్ 588/600 మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శాలువా జ్ఞాపిక పెన్ ఇచ్చి విజేతలను సత్కరించారు .ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండలంఎంఇవో -1 టి వీర్రా ఘవరెడ్డి, ఎంఇవో-2 నాగేశ్వరి, జిహెచ్ఎం పి. రాంబాబు, కొర్ల సత్యనారాయణ, జి సుబ్రహ్మణ్యం, సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజేతలకు ఈసందర్భంగా అభినందనలు తెలిపారు.

## ఏరియా ఆసుపత్రికి సీలింగ్ ఫ్యాన్లు డొనేషన్




రామచంద్రపురం, ఏప్రిల్ 28 (శ్రీచక్ర)రామచంద్రాపురం పట్టణ ప్రముఖ న్యాయవాదిగాలంకి చిట్టి బాబు రామచంద్రాపురంలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రెండు సీలింగ్ ఫ్యాన్లు డొనేషన్ చేసారు .మేరకు సోమవారం ఆఫ్యాన్లను ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ గొల్లపల్లి కృష్ణ కు అందజేశారు . ఈకార్యక్రమంలోశాఖవీరన్న,వడ్డీ సత్తిబాబు , ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా డోనర్ చిట్టిబాబుకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఉద్యోగాల కల్పన నిరంతర ప్రక్రియ

### కార్మిక శాఖా మంత్రి సుభాష్




రామచంద్రపురం, ఏప్రిల్ 28(శ్రీచక్ర)నిరుద్యోగ సమస్య నిర్మూలించేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ఈనెల 26, 27 తేదీల్లో రామచంద్రపురంలోని ఉపాధి కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళాలో 85 మంది ఎంపిక అయ్యారు. వివిధ కంపెనీలకు ఎంపికైన వారికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయా కంపెనీల ప్రతినిధుల సమక్షంలో ఆదివారం సాయంత్రం నియామక పత్రాలు అందించారు. ఈ జాబ్ మేళాలో అమర్ రాజా, హీరో మోటో కార్ప్, లక్స్ షేర్ కంపెనీల ప్రతినిధుల హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేశారు. ఎంపికైన వారు చిత్తూరు, తడ, శ్రీసిటీ, తమిళనాడు తదితర ప్రాంతాల్లో పనిచేయనున్నారు. వీరికి రూ. 20 వేలు నుంచి 22 వేలు వరకు వేతనం అందిస్తారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గంలో నిరుద్యోగ సమస్యను సమూలంగా రూపుమాపేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలోని వలు కంపెనీలతో ఒప్పందం చేసుకొని దశలవారీగా జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. ఉపాధి కల్పన నిరంతర ప్రక్రియగా సాగిస్తామన్నారు. ఇంటర్వ్యూలో ఎన్నికైన అభ్యర్థులకు మంత్రి సుభాష్ శుభాకాంక్షలు తెలియజేశారు. నీతి, నిబద్ధత, క్రమశిక్షణతో కష్టపడి పనిచేస్తూ మంచి పేరు సంపాదించుకోవాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో అమర్ రాజా కంపెనీ హెచ్ఆర్ కళ్యాణ్, హీరో మోటో కార్ప్ హెచ్ ఆర్ సురేష్, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార్, సీఈవో అనిల్ ఉండు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా ఎంపికైన యువత మంత్రి శభాష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు

## గంగపుత్రుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**వేట నిషేధ భృతి రూ.20 వేలకు పెంపు**
**రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్**

రామచంద్రపురం, ఏప్రిల్ 28(శ్రీచక్ర) కూటమి ప్రభుత్వం గంగపుత్రులకు ఇచ్చిన ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే భృతి రూ.10 వేల నుండి 20 వేలకు పెంచుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం హర్షదాయకమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు అంటే 61 రోజులపాటు ఉండే చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులు వేటకు వెళ్ళకుండా ఇంటికే పరిమితం కావలసి ఉంటుందని, ఆ సమయంలో మత్స్యకారుల జీవనం కోసం, వారి కుటుంబాలకు ఇచ్చే భృతిని రెట్టింపు చేస్తామని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని 1,29,178 మంది మత్స్యకార కుటుంబాలకు లబ్ది చేకూరుస్తుందని అన్నారు. అంతేకాకుండా, మత్యాకారులకు నేరుగా వారి ఖాతాల్లో రూ. 20 వేలు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం రూ.259 కోట్లు జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లలో చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు. అలాగే 2014-19 మధ్య కాలంలో మత్స్యకారులకు వలలు, పడవలు, ఐస్ బాక్సులు రాయితీలపై ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.చేపల వేట సమయంలో మత్స్యకారులు మరణిస్తే రూ.10 లక్షల రూపాయల పరిహారం చెల్లిస్తున్నామని, వేటకు వెళ్ళే మర పడవలకు 3 వేల లీటర్లు,( మోటార్ బోట్లకు 300 లీటర్ల చొప్పున ) లీటర్ కు 9 రూపాయల చొప్పున డీజల్ రాయితీ ఇస్తున్నారని అన్నారు. మత్స్యకారులు ఎక్కువగా ఉన్న మన రాష్ట్రంలో ఇలాంటి ప్రభుత్వ చర్యల వలన వారు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని మంత్రి సుభాష్ అన్నారు. మన రాష్ట్రంలో 555 మత్స్య గ్రామాలు ఉన్నాయని, మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు అన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే మత్స్య సంపదలో 29 శాతం ఉండగా, 32 శాతం ఉత్పత్తులు ఎగుమతులు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం కంటే మిన్నగా మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందనటం లో ఎలాంటి సందేహం లేదని మంత్రి సుభాష్ వెల్లడించారు.



## 45 రోజుల పాటు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన టీటీడీ

తిరుమల,వేసవి సెలవులు ప్రారంభం అయిన నేపథ్యంలో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. 45 రోజులపాటు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేసింది. మే 1వ తేదీ నుంచి జూన్ 15 వ తేదీ వరకు ప్రజా ప్రతినిధుల, ఇతర ప్రముఖుల సిఫార్సులపై జారీ చేసే బ్రేక్ దర్శనాలు రద్దు చేసింది. ప్రొటోకాల్ పరిధిలో ఉన్న ప్రముఖులు స్వయంగా వస్తే బ్రేక్ దర్శన సదుపాయం కల్పించనుంది. మే 1వ తేదీ నుంచి ఉదయం 6 గంటలకు విఐపి బ్రేక్ ను ప్రయోగాత్మకంగా ప్రారంభించనుంది.

## అక్షయ తృతీయ సందర్భంగా శ్రీ మావుళ్ళమ్మ దేవస్థానం లో ఉచిత మహాలక్ష్మి హోమం



భీమవరం ఏప్రిల్ 28 (శ్రీ చక్ర) పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణం లోని ప్రముఖ ఇలవేలుపు పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారు దేవస్థానం నందు ఈనెల 30వ తేదీ అనగా బుధవారం అక్షయ తృతీయ సందర్భంగా ప్రజలు అందరికి సిరి సంపదలు భాగ్యం కొరకు అద్భుతమైన మహా సంకల్పం తో ఆరోజు ఉదయం 8-00 గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మి హోమం నిర్వహించబడుతోంది అని దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలియచేస్తూ హోమం లో పాల్గొను భక్తులు తమ పేరు గోత్రనామాలు దేవస్థానం కౌంటర్ వద్ద నమోదు చేసుకోవాలని మరియు ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని తెలియచేశారు.. పూర్తిగా ఉచితంగా అందిస్తున్న ఈ సేవలో భక్తులు పాల్గొనే భక్తులు దేవస్థానం కౌంటర్ లో తెలియచేసిన పూజ ద్రవ్యాలు తెచ్చుకొని పాల్గొనాలి అని చెబుతూ, శ్రీ మహాలక్ష్మి అనుగ్రహంతో సిరి సంపదలు భాగ్యం పొందాలని కోరారు.

## కిషోర్ వికాసం సమ్మర్ క్యాంప్ ద్వారా యువతులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలి. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం ఏప్రిల్ 28 (శ్రీ చక్ర)సోమవారం పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కిషోర్ వికాసం సమ్మర్ క్యాంప్ పై సంబంధిత శాఖలకు పలు సూచనలను జారీ చేశారు. కిషోర్ వికాసం సమ్మర్ క్యాంప్ ప్రతి గ్రామం, వార్డుల నందు కిషోర్ బాలికలకు ముఖ్యంగా 15 -18 మధ్య వయసు కలిగిన అమ్మాయిలకు గ్రూప్స్ గా ఏర్పాటు చేసి ప్రతి మంగళ, శుక్రవారాలలో వారానికి రెండు రోజులు చొప్పున వారి పరిధిలో ఉండే మహిళా సంరక్షణ కార్యదర్శి కన్వీనర్ గా వ్యవహరిస్తూ అంగన్వాడి వర్కర్ మరియు వివో హెచ్ కలిసి దాదాపు 12 అంశాలపై ముఖ్యంగా విద్య యొక్క ప్రాధాన్యత, సంపూర్ణ ఆరోగ్యం, రుతు పరిశుభ్రత, పోషకాహారం, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, ఆత్మరక్షణ, యోగ మరియు జీవనోపాధి అవకాశాలు, సైబర్ మరియు ఆన్లైన్ భద్రత, ఆర్థిక నిర్వహణ మొదలగు అంశాల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మే 2 నుండి జూన్ 10 వరకు ఈ సమ్మర్ క్యాంప్ నిర్వహించాలన్నారు. దీనికి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డిఆర్డిఏ, వైద్య ఆరోగ్యశాఖ, ఐ సి డి ఎస్, మెప్మా, విద్యాశాఖలు సమన్వయంతో తరగతులను పర్యవేక్షించి కిషోర్ బాలికలకు పూర్తి అవగాహన కల్పించేందుకు తోడ్పాటును అందించాలన్నారు. సమావేశంలో జిల్లా ఐసిడిఎస్ పిడి బి.సుజాత రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక కష్టాల్లో బుట్టా...



కర్నూలు, ఏప్రిల్ 28, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎంపీ బుట్టా రేణుకకు చెందిన ఖరీదైన ఆస్తులను ఎల్ఐసీ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వేలం వేస్తోంది. రూ. 310 కోట్ల రూపాయలు రుణం తీసుకుని చెల్లించడం మానేశారు. నెల వాయిదాలు కూడా చెల్లించడం లేదు. దీంతో గతంలోనే ఆమె ఆస్తులను వేలం వేసే ప్రక్రియను ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ ప్రారంభించింది. బంజారాహిల్స్ లో ఉన్న ఐదు వేల గజాల స్థలం, మాదాపూర్ లో ఉన్న బుట్టా కన్వెన్షన్ సెంటర్ ను వేలానికి పెట్టింది. గతంలో వేలానికి పెట్టినా తర్వాత ఇబ్బందులు వస్తాయని ఎవరూ రాకపోవడంతో వాయిదా పడింది. ఇప్పుడు ఆమె ప్రజాప్రతినిధి కాకపోవడంతో పాటు వైసీపీ కూడా ఏపీలో అధికారంలో లేదు. అందుకే తమకు రావాల్సిన రూ.340 కోట్ల రూపాయలను బంజారాహిల్స్ లోని ఐదు చదరపు గజాలను, మాదాపూర్ లోని బుట్టా కన్వెన్షన్ సెంటర్ ను అమ్మకానికి పెట్టి రికవరీ చేసుకోవాలని ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ నిర్ణయం తీసుకుంది. బుట్టా రేణుక కుటుంబానికి స్కూళ్లు, కన్వెన్షన్ సెంటర్లు, హోటళ్లు, కార్ డీలర్ షిప్‌లు ఇలా చాలా వ్యాపారాలు ఉన్నాయి. బుట్టా రేణుక వె?ఎస్ఆర్‌సీపీ నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. 2014లో ఆమె వైసీపీ తరపు నుంచి కర్నూలు లోక్ సభకు ఎంపికయ్యారు. అయితే ప్రభుత్వంలోకి టీడీపీ రావడంతో ఆమె చంద్రబాబును కలిశారు. బుట్టా రేణుక భర్త టీడీపీ కండువా కప్పుకున్నారు. బుట్టా రేణుక మాత్రం అనర్హతా వేటు పడుతుందన్న కారణంగా టీడీపీలో చేరలేదు. కొన్ని రోజులకు మళ్లీ టీడీపీకి దూరయ్యారు. ఎన్నికలకు ముందు అధికారికంగా మళ్లీ వైసీపీలో చేరారు. 2019 ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం లభించలేదు. ఆ ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీలోనే కొనసాగారు. కానీ ఎలాంటి పదవులు లభించలేదు.

# విజ్ఞాన ప్రవాహం -ఓ కలం జ్ఞాపకం





రామచంద్రాపురం, ఏప్రిల్ 28(శ్రీచక్ర)సామాజిక చైతన్య స్ఫూర్తి కలిగిన రచనలు పాఠకుల్ని విశేషంగా ఆకట్టు కుంటాయని గోదావరి కవి వి ఎస్ ఎం కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ ర్యాలి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన శ్రీకాకుళానికి చెందిన ప్రముఖ కథా రచయిత వ్యాస కర్త భమిడిపాటి గౌరీ శంకర్ రచించిన వ్యాస సంపుటి ఓ కలం జ్ఞాపకం ఆవిష్కరణ సభలో డా. ర్యాలి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్థానిక హౌసింగ్ బోర్డులు లోని వారణాసి సత్తిబాబు స్వగృహంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ 19, 20 శతాబ్దాల కాలం నాటి రచయితల రచనలలోని విశేషాలనుఈ వ్యాస సంపుటిలో తెలియజేసినట్లు వివరించారు. రచయిత భమిడిపాటి గౌరీ శంకర్ మాట్లాడుతూ అనేక పత్రికలలో వచ్చిన వ్యాసాలను ఒక పుస్తకంగా తీసుకొచ్చే అవకాశం కలిగిందని ఇప్పటివరకు 12 పుస్తకాలు రచించినట్లు ఈసంధర్బంగా తెలియజేశారు. వారణాసి సత్తిబాబు మాట్లాడుతూ గౌరీ శంకర్ రచించిన కథలు వ్యాసాలు ఎంతో విజ్ఞానంతో కూడుకుని ఉంటాయని అన్నారు. విశ్రాంత హెడ్మాస్టర్ వారణాసి శోభావళి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం ఆనంద దాయకమని సాధారణమైన శైలిలో అందరిని చదివించగలిగే రచనలు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ప్రముఖ కవి ఆర్ వి వి రాజా వ్యవహరించారు. మరొకవి డిటి హేమంత్ సింగ్ ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో 15 మంది కవులు పాల్గొని కవిత గానం చేశారు వారందరినీ రచయిత గౌరీ శంకర్ , ముఖ్య అతిథి డాక్టర్ ర్యాలి శ్రీనివాసు సత్కరించారు. ప్రముఖ కవులు చాగంటి సుబ్రహ్మణ్యం, గరగ రామకృష్ణ, ఎంవి విఎస్ గోపాలకృష్ణ ,కే జనార్ధన స్వామి ,కల్లూరి రాజు ,డిటి హేమంత్ సింగ్ ,డాక్టర్ పి నాగమల్లిక ,ఎంకే లక్ష్మి ,భూపతి సుమ శ్రీ , నాగుల భవాని , బుగత యుమున , బంధకవి శ్రీనివాస రామారావ్ , మొదలైన కవులు కవిత గానం చేశారు. అనంతరం ఇక్కడకు హాజరైన కవులను ఘనంగా సత్కరించారు.

## వజ్రోత్సవ వేడుకలకు నాగేంద్ర తరపున తల్లి సర్పంచ్ తిరుమల వేణి హాజరు





కాజులూరు, ఏప్రిల్ 28( శ్రీచక్ర)పెద్దాపురప్పాడులో పూర్వపు విద్యార్థుల ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా పరిషత్ హైస్కూల్ వజ్రోత్సవ వేడుకలకు బంధనపూడి గ్రామానికి చెందిన పూర్వపు విద్యార్థి దేగల నాగేంద్ర అందుబాటులో లేకపోవడంతో ఆయన తరుపున తల్లి బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ మేరకు ఆమె వేడుకలకు హాజరై కమిటీ సభ్యులకు 50 వేల రూపాయలు నగదును నాగేంద్ర తరపున హైస్కూలుకు అందజేశారు. కాజులూరు మండలం బంధనపూడి గ్రామానికి చెందిన దేగల నాగేంద్ర 1999 -2000 బ్యాచ్ కు చెందిన విద్యార్థి .అయితే ఆయనకు వజ్రోత్సవవేడుకలకు ఆహ్వానం అందంగా ప్రస్తుతం దుబాయిలో ఉన్న కారణంగా అందుబాటులో లేకపోవడంతో ఆయన చదువుకున్న పాఠశాలపై ఉన్న మమకారంతో ఆయన తరుపున తల్లి బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణను పంపించారు.ఈసందర్భంగా కార్యక్రమ నిర్వాహక బృందానికి 50, వేల రూపాయలు నగదును ఆమె చేతులు మీదుగా అందచేసారు. దీంతో నాగేంద్ర తల్లి తిరుమల వేణి కార్యక్రమానికి వచ్చి వెళ్లిన సమయం వరకు వెంట ఉండి అన్ని విధాలా సహకరించి నడిపించిన తన సహసర మిత్రులందరికీ ఎన్నారై నాగేంద్ర ఈసంధర్బంగా కృతజ్ఞతలు తెలియజేశారు.రానున్న రోజుల్లో తమ కుటుంబం మీ అందరి కష్ట సుఖాల్లో అతి సన్నిహితంగా ముందుకు సాగుతామని, ప్రజాసేవలో మేమున్నా మంటూ తాము జీవితాంతం ప్రజాసేవకే అంకితమౌతామని ఎన్నారై నాగేంద్ర ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ అందించిన మెరుగైన సేవలకు గుర్తింపుగా 2024-25 సంవత్సరానికి రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ కు ఎంపిక ...

**మే 8న వరల్డ్ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా విజయవాడ రాజ్ భవన్ లో నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ మరియు ఐ ఆర్ సి ఎస్ రాష్ట్ర శాఖ ప్రెసిడెంట్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ మరియు ఐ ఆర్ సి ఎస్ జిల్లా శాఖ ప్రెసిడెంట్ చదలవాడ నాగరాణి గోల్డ్ మెడల్ ను అందుకోనున్నారు.**

**భీమవరం రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు తల సేమియా పిల్లలకు మే 8న తల సేమియా సెంటర్ ఏర్పాటుకు ప్రకటన.. ... జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**





భీమవరం: ఏప్రిల్ 28, శ్రీ చక్రభీమవరం రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ నందు త్వరలో తలసేమియా పిల్లలకు సెంటర్ ఏర్పాటు చేసి చికిత్సను ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు ఐ ఆర్ సి ఎస్ జిల్లా శాఖ ప్రెసిడెంట్ చదలవాడ నాగరాణి తెలిపారుసోమవారం పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ మరియు ఐ ఆర్ సి ఎస్ జిల్లా శాఖ ప్రెసిడెంట్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సేవలకు గోల్డ్ మెడల్ ను సాధించడం అభినందనీయమని, దీనికి కృషి చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, జిల్లా, డివిజన్ మండల స్థాయి అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది అభినందనీయులన్నారు. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. మే 8న రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా విజయవాడ రాజ్ భవన్ లో నిర్వహించనున్న కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ప్రెసిడెంట్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ మరియు ఐ ఆర్ సి ఎస్ జిల్లా శాఖ ప్రెసిడెంట్ చదలవాడ నాగరాణి అవార్డును అందుకోనున్నారు. రాష్ట్రస్థాయిలో జిల్లాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అందుతున్న సేవలను గుర్తించి గోల్డ్ మెడల్ కు ఎంపిక చేయడం జరుగుతుంది. దీనిలో పశ్చిమగోదావరి జిల్లా 2022-23 నుండి 2024-25 వరకు వరుసగా మూడు సంవత్సరాలపాటు గోల్డ్ మెడల్ ను సాధించడం జరిగిందన్నారు. రాష్ట్ర గవర్నర్ మే 28న భీమవరం రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సెంటర్ నందు తలసేమియా పిల్లలకు తల సేమియా సెంటర్ ఏర్పాటుకు ప్రకటించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఐ ఆర్ సి ఎస్ జిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ ఎం ఎస్ వి ఎస్ బద్రి రాజు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంలో కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి వై.దోసి రెడ్డి, డ్వామా పిడి డాక్టర్ కెసిహెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు

## అర్జీదారుల నుండి అందిన సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించాలి

**సమస్య తమ శాఖ పరిధిలోనికి కానిపక్షంలో నిర్ణీత గడప వరకు ఉంచకుండా వెంటనే సంబంధిత శాఖకు ఎండార్స్ చేయాలి... జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**






భీమవరం ఏప్రిల్ 28( శ్రీ చక్ర. )సోమవారం జిల్లా కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లాలో పలు ప్రాంతంలో నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 246 అర్జీలను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమస్య పరిష్కారం కానీ ఎడల మండల స్థాయి అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్య తమ శాఖ పరిధిలోనిది కానప్పుడు నిర్ణీత గడప వరకు వేచి ఉండకుండా సంబంధిత శాఖకు ఎండార్స్ చేయాలని ఆదేశించారు. ఎక్కువ ఫిర్యాదులు పెండింగ్ లో ఉన్న శాఖలకు ఏప్రిల్ 30న గూగుల్ మీట్ ద్వారా వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని, సమస్యల పరిష్కారంలో ఎదురవుతున్న సమస్యలు, ఎలా పరిష్కరించవచ్చు, తదితర విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.వచ్చిన ఫిర్యాదులలో కొన్ని ఈ విధంగా ఉన్నాయి తాడేపల్లిగూడెంకు చెందిన తోపు సాయి కిషోర్ 25 సంవత్సరములు పుట్టుకతో వెన్నుముక ఇబ్బంది, కిడ్నీ సమస్యతో పూర్తి వికలాంగుడిగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నానని, ప్రభుత్వం అందిస్తున్న రూ.6 వేల పింఛనుతో కాలం గడుపుకుంటున్నానని అన్నారు. ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుచున్నానని, ప్రభుత్వం ద్వారా 15 వేల రూపాయలు పింఛను మంజూరు చేయాలని కోరగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కలెక్టరేట్ కాంపౌండ్లో వీల్ చైర్ పై ఉన్న అతని వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకుని నిబంధనల ప్రకారం రూ.15 వేలు పించను మంజూరుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.× భీమవరం పట్టణం గునుపూడికి చెందిన ముల్లి నాగేశ్వరరావు (68) సంవత్సరాలు. నడవలేని అచేతన స్థితిలో కలెక్టరేట్ పి జి.ఆర్.ఎస్.కి వారి సహాయకులతో వీల్ చైర్ లో రాగా జాయింట్ కలెక్టర్ స్వయంగా వారి దగ్గరికి వెళ్లి సమస్య అడిగి తెలుసుకున్నారు. రూ.4 వేలు పించను రూ.15 వేల రూపాయలు మంజూరుచేసి ఆదుకోవాల్సిందిగా కోరారు. వారి పరిస్థితి చూసి సత్వరమే వైద్య పరీక్షలు చేయించి సదరం సర్టిఫికెట్ మంజూరుకు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. తదుపరి 15 వేల రూపాయల పెన్షన్ మంజూరుకు సిఫార్స్ చేయడం జరుగుతుందన్నారు. ఇరగవరం మండలం ఎర్రాయి చెరువు గ్రామానికి చెందిన జుత్తిక సరస్వతి (85) సంవత్సరాలు అర్జీని సమర్పిస్తూ తన మనుమడు నా ఇంటి స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించుకొని కాగితాలపై సంతకాలు పెట్టించుకున్నాడని, నా ఇంటి స్థలం నా కూతురికి చెందేలా న్యాయం చేయాలని కోరారు. జాయింట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి స్వయంగా ఫిర్యాదుదారునితో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. నర్సాపురం మండలం సరిపల్లి గ్రామం మైల బత్తుల వేణు గోపాలరావు, పిట్టా చిట్టిబాబు. గ్రామంలో మంచినీటి కుళాయి చెరువు చుట్టూ పోరంబోకు భూమి ఆక్రమించుకుని కొంతమంది ఇల్లు నిర్మించుకొని నివాసాలు ఉ ంటున్నారు. వారికి వీఆర్వో పట్టాలు ఇస్తామని అంటున్నారు. చర్యలు తీసుకోవాలని పిటిషన్ లో కోరారు× ఇరగవరం మండలం కావలిపురం గ్రామానికి చెందిన బంగారు లక్ష్మణరావు, గ్రామ పంచాయతీలో స్వీపరగా పనిచేసి జూన్, 2014 సంవత్సరంలో పదవీ విరమణ చేశానని ఏలూరు జిల్లా పరిషత్ ద్వారా మంజూరు చేసిన పింఛన్ తీసుకుంటున్నానని, జిల్లాల విభజన అనంతరం పింఛన్ రావడం లేదని పింఛన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని అర్జీలో కోరారు. భీమవరం పట్టణానికి చెందిన చెందిన జక్కుల కుమారి తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు. గణపవరం మండలం సరిపల్లి గ్రామంలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన కాలనీవాసులు ఉమ్మడిగా వినియోగించుకుంటున్న కమ్యూనిటీహాలును బళ్ల సంసోను స్వార్థంతో లీజుకు తీసుకుని స్వాధీనంలో ఉంచుకున్నారు. కమ్యూనిటీ హాల్ కి చెందిన కొంత స్థలమును కూడా ఆక్రమించుకున్నారు. చర్యలు తీసుకుని కమ్యూనిటీ హాల్ లో వేడుకలు జరుపుకునే విధంగా కాలనీవాసులకు అప్పగించాలని జి.రత్నరాజు, బి.ఏసు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా గ్రామ, వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డా.కె.సి.హెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## షాహిద్ అఫ్రిది ఓ జోకర్.. ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యలు..!






పహల్గాం దాడిపై ఘటనపై పాకిస్తాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది చేసిన వ్యాఖ్యలపై ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. అతడో జోకర్ అంటూ తీవ్రంగా స్పందించారు. ఓ విలేకరి షాహిద్ అఫ్రిది చేసిన వ్యాఖ్యలపై అడిగిన ప్రశ్నకు ఒవైసీ సమాధానమిస్తూ.. అతనెవరు ? ఇది ఒక డ్రామా. నా ఎదుట జోకర్ల పేర్లను ఎందుకు తీసుకొస్తున్నారంటూ' వ్యాఖ్యానించారు. దేనికి పనికి రానివాళ్ల గురించి మాట్లాడడం దండగ అంటూ చురకలంటించారు. పాకిస్తాన్‌ను ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ 'గ్రే లిస్ట్'లో ఉంచాలని ఒవైసీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏమి చేయాలో.. ఏమి చేయకూడదో నిర్ణయించుకోవాలన్నారు. పాకిస్తాన్‌ను మళ్లీ ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్ట్‌లో పెట్టాలన్నది తన డిమాండ్ అని.. ఇది అవసరమన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పెంచుతోందని మండిపడ్డారు. అయితే, పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై పాకిస్తాన్ మాజీ కెప్టెన్ భారత్‌పై విషం కక్కాడు. ఇస్లాం శాంతిని బోధిస్తుందని.. పాకిస్తాన్ ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వదని చెప్పాడు. పాకిస్తాన్‌పై నిందలు వేకుండా దాడి ఉగ్రదాడికి సంబంధించి సాక్ష్యాలను చూపాలని విమర్శించారు. భారత్ తనను తానే నిందించుకోవాలని.. అక్కడ పటాకులు పేలినా.. పాకిస్తాన్‌పై నిందలు వేయాలంటూ నోటికి వచ్చినట్లుగా మాట్లాడాడు. అలాగే, భారత మీడియాపై అక్కసును వెళ్లగక్కాడు. దాడి జరిగిన గంటలోపే మీడియా బాలీవుడ్‌గా మారడం ఆశ్చర్యకరమని.. ప్రతిదీ బాలీవుడ్‌గా మార్చొద్దని.. మీడియా చెప్పే విషయాలను చూసి ఆశ్చర్యపోయానంటూ వ్యాఖ్యానించాడు. ప్రతీ టీవీ చానెల్‌లో ఎలాంటి ఆధారాలు లేకుండానే పాకిస్తాన్‌ను నిందిస్తున్నారన్నాడు. అంతటితో ఆగకుండా భారత సైన్యం గురించి సైతం అసంబద్ధమైన, నిరాధారమైన వ్యాఖ్యలు చేశాడు.

## అతని కాళ్లు మొక్కిన విరాట్ కోహ్లీ!




టీమిండియా స్టార్ బ్యాటర్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ తన చిన్ననాటి కోచ్ రాజ్‌కుమార్ శర్మ కాళ్లు మొక్కాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారగా.. నెటిజన్లు కోహ్లీపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం కోహ్లీదని, అతన్ని చూసి కుర్రాళు నేర్చుకోవాలని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. గురువులను గౌరవించాలనే విషయాన్ని కోహ్లీ తన చర్యతో చాటి చెప్పాడని కొనియాడుతున్నారు.ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ 6 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌కు హాజరైన విరాట్ కోహ్లీ చిన్ననాటి కోచ్ రాజ్ కుమార్ శర్మ.. మ్యాచ్ అనంతరం కోహ్లీని కలిసాడు. రాజ్‌కుమార్ శర్మ రాకను గమనించిన కోహ్లీ వెంటనే అతని కాళ్లను మొక్కి ఆశీర్వాదం తీసుకున్నాడు. కోహ్లీని హగ్ చేసుకున్న రాజ్‌కుమార్ శర్మ అతన్ని ప్రత్యేకంగా అభినందించాడు. రాజ్‌కుమార్ శర్మ కాళ్లను కోహ్లీ మొక్కడం ఇదే తొలిసారి కాదు. ఈ ఏడాది జనవరిలో ఢిల్లీ తరఫున రంజీ మ్యాచ్ ఆడినప్పుడు కూడా కోహ్లీ.. ఆయన ఆశీర్వాదం తీసుకున్నాడు.నిన్నటి మ్యాచ్ అనంతరం జరిగిన సన్నివేశాలకు సంబంధించిన ఓ ఎడిటెడ్ వీడియోను ఆర్‌సీబీ తమ సోషల్ మీడియా ఖాతాల్లో పంచుకోగా.. కోహ్లీ తన గురువు అశీర్వాదం తీసుకున్న విషయం వెలుగు చూసింది. ఈ వీడియోలో ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పటీదార్‌తో పాటు ఆర్‌సీబీ హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్, వికెట్ కీపర్ జితేశ్ శర్మ, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ విన్నర్ కృనాల్ పాండ్యా మాట్లాడాడు. తమ జట్టు ప్లే ఆఫ్స్ బెర్త్ కోసం చూడటం లేదని, టాప్-2లో నిలవడమే లక్ష్యంగా పెట్టుకుందిన రజత్ పటీదార్ స్పష్టం చేశాడు. కృనాల్ పాండ్యా తన బ్యాటింగ్ ప్రదర్శనపై సంతోషం వ్యక్తం చేశాడు. సమష్టిగా రాణించడంతోనే ఈ విషయాలు దక్కాయని జితేశ్ శర్మ, ఆండీ ఫ్లవర్ అన్నారు.ఢిల్లీ క్యాపిటల్స్‌పై సాధించిన విజయంతో ఆర్‌సీబీ.. పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. 10 మ్యాచ్‌ల్లో 7 విజయాలతో ప్లే ఆఫ్స్‌కు అడుగు దూరంలో నిలిచింది. మరో విజయం సాధిస్తే ఆర్‌సీబీ ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు అవుతోంది. మరో రెండు గెలిస్తే టాప్-2లో నిలవనుంది.

## రిషభ్ పంత్.. జస్ట్ ఒక క్లిక్ చాలు..!

ఐపీఎల్ 2025లో రూ.27 కోట్ల ప్రైస్ ట్యాగ్ తో అత్యంత కాస్ట్లీ ప్లేయర్ గా బరిలోకి దిగిన లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ నిరాశపరుస్తూనే ఉన్నాడు. ఏ మాత్రం తన ధరకు న్యాయం చేయట్లేదు. ఇప్పటివరకు ఆడిన 10 మ్యాచుల్లో 110 పరుగులు మాత్రమే చేశాడంటే.. ఎంత చెత్తగా ఆడాడో అర్థమవుతోంది. ఇందులో ఒకే ఒక్క అర్ధ శతకం (63) ఉంది. మిగిలిన 9 మ్యాచుల్లో కలిపి కేవలం 47 పరుగులే చేయగలిగాడు. దీంతో అతడి ఫామ్ పై తీవ్రంగా విమర్శలు వస్తున్నాయి.తాజాగా ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచులోనూ అతడు సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగాడు. ఆఫ్ స్పిన్నర్ విల్ జాక్స్ అతడిని వెనక్కి పంపాడు. దీంతో మళ్లీ క్రికెట్ అభిమానులు.. రూ.27 కోట్లు బొక్క అంటూ మరోసారి పంత్ పై విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే పంత్ ప్రైస్ ట్యాగ్‌తో పాటు అతడి ఫామ్‌పై కీలక వ్యాఖ్యలు చేశాడు లక్నో మెంటార్ జహీర్ ఖాన్.భారీ ప్రైస్ ట్యాగ్ వల్లే పంత్ ఇబ్బందిపడుతున్నాడనే వస్తోన్న వ్యాఖ్యలను అతడు ఖండించాడు. "పంత్ ప్రైస్ ట్యాగ్ (రూ.27 కోట్లు), అతడి ఆటకు నేను లింక్ పెట్టను. అతడు నాయకడు. ఓ నాయకుడిగా అతడు అద్భుతమైన వ్యక్తి. ఇది మాత్రమే నేను చెప్పగలను. అతడు జట్టులో ప్రతి ఒక్కరినీ బాగా కలుపుకుని, వారి అభిప్రాయాలను గౌరవిస్తూ, ఐపీఎల్‌లో ప్రణాళికలను బాగా అమలు చేస్తున్నాడు. నాయకత్వం పరంగా అతడు అన్ని విషయాల్లో సరిగ్గా ఉంటూ జట్టును ముందుకు నడిపిస్తున్నాడు. మిడిలార్డర్‌లో అతడు కచ్చితంగా ప్రభావం చూపిస్తాడని భావిస్తున్నాను. త్వరలోనే మనం ఆశించిన ప్రదర్శన పంత్ చేస్తాడన్న నమ్మకం నాకు ఉంది.""ఒక్కసారి క్లిక్ అయితే చాలు చాలు అతడు రాణిస్తాడు. ప్రైస్ ట్యాగ్‌తో అతడు ఒత్తిడికి గురౌతున్నాడని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే పంత్ ఆశావాద క్రికెటర్. సానుకూల దృక్పథంతో ఉండే వ్యక్తి. అతడిది అలాంటి వ్యక్తిత్వం కాదు. గత మ్యాచులో ఏం జరిగిందనేది ముగిసిన పేజీ. తర్వాత ఏమి జరుగుతుందనేది ముఖ్యం. మా నుంచి ఎప్పుడూ అతడికి మద్దతు ఉంటుంది.""ఓ ఆటగాడు ఫామ్ కోల్పోవచ్చు, మరొక ఆటగాడు మంచి ఫామ్‌లో ఉండవచ్చు. దీంతో ఒకానొక దశలో ఒత్తిడి పెరుగుతుంది. కానీ అతడి తిరిగి పుంజుకోవడానికి ఒక మంచి ఇన్నింగ్స్ చాలు. పంత్‌పైన మాకు పూర్తి నమ్మకం ఉంది. అతతడు జట్టును సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లగలడు. అందులో ఎటువంటి అనుమానం లేదు." అని జహీర్ ఖాన్ వెల్లడించాడు.ఎఖఒ 2025: రాహుల్ ముందు కోహ్లీ కాంతార సెలెబ్రేషన్స్.. నవ్వులే నవ్వుల్!వీడియో"ఎఖఒ 2025: రాహుల్ ముందు కోహ్లీ కాంతార సెలెబ్రేషన్స్.. నవ్వులే నవ్వుల్!వీడియో"నెట్‌రన్‌రేట్ పై ఫోకస్..కాగా, లక్నో ఇప్పటివరకు 10 మ్యాచులు ఆడింది. అందులో ఐదు గెలిచింది. ఇంకా నాలుగు మ్యాచులు మిగిలి ఉన్నాయి. ఇందులో కనీసం మూడింటిలో గెలిస్తే ప్లేఆఫ్స్‌కు చేరుకునేందుకు అవకాశం ఉంటుంది. అయితే నెట్‌రన్‌రేట్ ఇప్పుడు ఎంతో కీలకం. ఇప్పుడా జట్టు రన్ రేట్ నెగటివ్ గా ఉంది. తన నెక్ట్స్ మ్యాచును పంజాబ్ కింగ్స్ తో ఆడనుంది.




## నెటిజన్లకు బుమ్రా పెళ్లాం వార్నింగ్!



టీమిండియా స్టార్ పేసర్, ముంబై ఇండియన్స్ యార్కర్ల కింగ్ జస్‌ప్రీత్ బుమ్రా సతీమణి సంజనా గణేశన్ నెటిజన్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. వినోదం కోసం తమ కుమారుడు అంగద్ బుమ్రా టాపిక్‌ను సోషల్ మీడియాలోకి తీసుకురావద్దని సూచించింది. ఏడాదిన్నర వయసున్న తన కొడుకుపై సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేసేందుకు సిగ్గుండాలని మండిపడింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఆదివారం లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌కు సంజనా గణేశన్, తన కుమారుడితో కలిసి హాజరైంది.జస్‌ప్రీత్ బుమ్రా వికెట్ తీసినప్పుడు అంగద్ చప్పట్లు కొడుతున్న సన్నివేశం టీవీ కెమెరాల్లో కనిపించింది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్ చేశారు. ముఖ్యంగా ఆ చిన్నారి ఎక్స్‌ప్రెషన్స్‌పై జుగుప్సాకరమైన పోస్ట్‌లు పెట్టారు. వాటిపై తీవ్ర ఆగ్రహానికి గురైన సంజనా గణేశన్.. సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు హెచ్చరిస్తూ.. ఓ సుదీర్ఘ పోస్ట్‌ను పంచుకుంది.'అంగద్ బుమ్రాను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఎందుకంటే సోషల్ మీడియా వేదికగా కొందరు ఎంత నీచంగా ప్రవర్తిస్తారో మాకు బాగా తెలుసు. వేల కెమెరాలు ఉండే స్టేడియానికి నా కొడుకును తీసుకురావడం వల్ల వచ్చే ఇబ్బందులు నేను అర్థం చేసుకోగలను. కానీ, బుమ్రాకు అండగా ఉండేందుకే మేం మైదానానికి వచ్చాం. మా కుమారుడు జాతీయ మీడియాలో గానీ.. నెట్టింట గానీ వైరల్ అవ్వాలన్న ఆసక్తి మాకు లేదు.కేవలం 3 సెకన్ల వీడియోతోనే కొంతమంది నెటిజన్లు అంగద్‌పై అనవసర చర్చలు జరిపారు. ఏడాదిన్నర వయసున్న పసివాడిపై ఆ కామెంట్స్ చూస్తుంటే.. సమాజం ఎటు పోతుందోనని భయంగా ఉంది. మా కొడుకు గురించి.. మా జీవితాల గురించి మీకేం తెలియదు. కాస్త నిజాయితీగా ఉండండి. ఇతరుల పట్ల దయతో వ్యవహరించండి.'అని సంజనా తన పోస్ట్‌లో పేర్కొంది.ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ వరుస విజయాలతో దూసుకెళ్తోంది. లక్నో సూపర్ జెయింట్స్‌పై 54 పరుగుల తేడాతో గెలిచిన ముంబై.. పాయింట్స్ టేబుల్‌లో టాప్-3లోకి దూసుకొచ్చింది. ప్లే ఆఫ్స్ బెర్త్‌కు రెండు విజయాల దూరంలో నిలిచింది.

## ఆ ఒక్కడి వల్లే గెలవలేదు: రజత్ పటీదార్

ఏ ఒక్కడి మీద ఆధారపడకుండా.. సమష్టి ప్రదర్శనతోనే వరుస విజయాలు సాధిస్తున్నామని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) కెప్టెన్ రజత్ పటీదార్ అన్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆర్‌సీబీ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ? మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన ఆర్‌సీబీ.. ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్, బ్యాటింగ్ చేశామని చెప్పాడు.'ఇది ఏ ఒక్కరి విజయమో కాదు. సమష్టి విజయం. బౌలర్లు తమ ప్రణాళికలను అద్భుతంగా అమలు చేశారు. నేను ముందుగా చెప్పినట్లు మేం ఏ వేదికగా ఆడుతున్నామని చూడటం లేదు. మెరుగైన క్రికెట్ ఆడేందుకు ప్రయత్నిస్తున్నాం. ఛేజింగ్ చేస్తే వికెట్‌పై స్పష్టమైన అవగాహన వస్తుంది. ఈ మ్యాచ్‌లో ప్రణాళికలకు తగ్గట్లే మా బౌలింగ్, బ్యాటింగ్ సాగింది.ఇది సునాయసంగా ఛేధించాల్సిన లక్ష్యం. బౌలర్లు అసాధారణ ప్రదర్శన చేశారు. ఈ గెలుపు క్రెడిట్ వారిదే. ఛేజింగ్‌లో మేం స్పష్టమైన ప్రణాళికతో బరిలోకి దిగాం. ఆర్‌సీబీ వంటి జట్టుకు నాయకత్వం వహించడం గొప్ప అనుభూతినిస్తోంది. ఈ జట్టులో గొప్ప ఆటగాళ్లు ఉన్నారు. వారి నుంచి నేర్చుకునేందుకు ఇది నాకు మంచి అవకాశం.'అని రజత్ పటీదార్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లకు 162 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్(41), ట్రిస్టన్ స్టబ్స్(34) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆర్‌సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్(3/33) మూడు వికెట్లు తీయగా.. జోష్ హాజెల్ వుడ్(2/36) రెండు వికెట్లు పడగొట్టాడు. యశ్ దయాల్, కృనాల్ పాండ్యాకు చెరో వికెట్ దక్కింది.అనంతరం ఆర్‌సీబీ 18.3 ఓవర్లలోనే 4 వికెట్లకు 165 పరుగులు చేసి గెలుపొందింది. కృనాల్ పాండ్యా(73 నాటౌట్), విరాట్ కోహ్లీ(51) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఢిల్లీ బౌలర్లలో అక్షర్ పటేల్ 2 వికెట్లు తీయగా.. చమీర ఒక వికెట్ పడగొట్టాడు. ఈ గెలుపుతో ఆర్‌సీబీ పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచింది.




## ఎవరూ సాధించలేనిది సాధించారు.. ఆర్‌సిబినా.. మజాకా..

ఈ ఇండియన్ ప్రీమియర్ లీగ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ఎంతో ప్రత్యేకంగా నిలుస్తోంది. ఈ సీజన్‌లో ఆర్‌సిబి జట్టు దూకుడుగా ఆడుతోంది. ప్రతి విభాగంలో పటిష్టంగా రాణిస్తూ.. పాయింట్ల పట్టికలో మొదటిస్థానంలో నిలిచింది. అయితే ఈ క్రమంలోనే ఆర్‌సిబి ఓ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. ఇప్పటివరకూ టోర్నమెంట్‌లో పది మ్యాచులు ఆడిన ఆర్‌సిబి 7 మ్యాచ్‌లలో విజయం సాధించింది. అందులోనూ ఆరు ప్రత్యర్థి మైదానంలో సాధించిన విజయాలే. ఇలా గతంలో ఏ జట్టు సాధించలేదు. దీంతో ఎవరూ సాధించలేని రికార్డు సాధించి ఆర్‌సిబి తనకు తానే సాటి అని నిరూపించుకుంది. ఇక ప్రస్తుతం 14 పాయింట్లతో మొదటి స్థానంలో ఉన్నా ఆర్‌సిబి.. మిగిలిన నాలుగు మ్యాచుల్లో ఇంకో మ్యాచ్ గెలిస్తే.. ప్లేఆఫ్స్‌కి వెళ్లిపోతుంది. ఆర్‌సిబి తదుపరి మ్యాచుల్లో చెన్నై, లక్నో, హైదరాబాద్, కోల్‌కతాతో తలపడనుంది.




# ఉదయాన్నే రాగి జావ తాగితే అంతులేని శక్తి మీ సొంతం!



రాగి (ఫింగర్ మిల్లెట్) అనేది అనేక పోషకాలు కలిగిన ధాన్యం. రాగి జావ అనేది తెలుగునాట ముఖ్యమైన ఆరోగ్యకరమైన పానీయం. దీనిలో ఉండే పోషకాలు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రాగిలో ముఖ్యంగా క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ప్రోటీన్లు, ఆహార ఫైబర్, విటమిన్‌లు (ః1, ః2) లకు సమృద్ధిగా ఉంటాయి. రాగిని జావ రూపంలో తీసుకుంటే, మన శరీరానికి పుష్కల పోషకాలు అందుతాయి. రాగి జావ తాగడం వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు చూద్దాం. 1. ఎముకల బలం రాగిలో క్యాల్షియం అధికంగా ఉంటుంది. క్యాల్షియం మన ఎముకలకు ముఖ్యమైన మూలకం. కాబట్టి, రాగి జావ పిత్తశూల సమస్యలు, బలహీనమైన ఎముకలు ఉన్నవారికి ఎంతో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా చిన్న పిల్లలు మరియు వృద్ధులకు ఎముకల బలం కోసం రాగి జావ చాలా మంచిది. 'డీ మార్ట్, స్టార్ బజార్.. ఎందులో ధరలు తక్కువా..!" 2. ఇన్ఫెక్షన్ల నిరోధం రాగిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైటోన్యూట్రియెంట్స్ శరీరంలో ప్రమాదకరమైన ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఇది మన రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచి, అనేక రకాల ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది. 3. జీర్ణశక్తి పెంపు రాగి జావలో ఉండే అధిక ఫైబర్ పదార్థం జీర్ణవ్యవస్థను క్రమబద్ధీకరిస్తుంది. ఇది మలబద్ధకం సమస్యలను తగ్గించి, జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేయడంలో సహాయపడుతుంది. రోజూ రాగి జావ తాగడం వలన జీర్ణాశయ సంబంధిత సమస్యలు కూడా తగ్గుతాయి. 4. డయాబెటిస్ నియంత్రణ రాగిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. డయాబెటిస్ ఉన్నవారు కూడా రాగి జావను చక్కని ఆహారంగా పరిగణించవచ్చు. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. "ఏపీలో ఉచిత గ్యాస్ సిలెండర్లు అప్పటి నుంచే-షరతులివే-మంత్రి ప్రకటన..!" 5. బరువు తగ్గడం రాగిలో ఉండే ప్రోటీన్ మరియు ఫైబర్ అధికంగా ఉండటం వలన ఆకలి నియంత్రణలో సహాయపడుతుంది. ఇది కడుపు నిండిన భావన కలిగిస్తుండటం వలన, ఎక్కువకాలం ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల, ఇది బరువు తగ్గాలనుకునే వారికి ఎంతో మేలు చేస్తుంది. ఎన్కౌంటర్ చేయండి.. డబ్బు తీసుకెళ్లండి 5 6. రక్తహీనత నివారణ రాగిలో ఐరన్ శాతం ఎక్కువగా ఉంటుంది, ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడంలో ఎంతో సహాయపడుతుంది. గర్భిణీ స్త్రీలు మరియు రక్తహీనతకు గురయ్యే వారు ఈ రాగి జావను తీసుకోవడం ద్వారా ఐరన్ తక్కువతనాన్ని అధిగమించవచ్చు. "ఏపీలో మద్యం రేట్లు తగ్గలేదా ? రూ.99 క్వార్టర్ బాటిల్ కిక్కెంత ?" 7. చర్మ ఆరోగ్యం రాగిలో ఉండే మెథియోనిన్ అనే అమినో ఆమ్లం చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది చర్మానికి కావాల్సిన పోషకాలను అందించి, చర్మం మృదువుగా మరియు ఆరోగ్యవంతంగా ఉండేలా చేస్తుంది. 8. శరీరానికి తక్షణ శక్తి రాగి జావ తాగడం వలన శరీరానికి తక్షణ శక్తి అందుతుంది. రాగిలో గ్లూకోజ్ అందుబాటులో ఉండటం వలన ఇది శరీరానికి త్వరగా జీర్ణమై, శక్తిని అందిస్తుంది. ముఖ్యంగా ఉదయం తాగినప్పుడు ఇది ఆ రోజంతా శక్తివంతంగా ఉండటానికి సహాయపడుతుంది. 9. హృదయ ఆరోగ్యం రాగి జావలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వలన ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ గుండె సమస్యలకు కారణమవుతుంది. రాగి జావ తాగడం వలన హృదయ సంబంధిత వ్యాధులను నివారించుకోవచ్చు. 10. మానసిక ప్రశాంత రాగి జావలో ట్రిప్టోఫాన్ అనే ఎసెన్షియల్ అమినో ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో సెరోటోనిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది, ఇది మానసిక ప్రశాంతతను మరియు సంతృప్తిని కలిగిస్తుంది. కాబట్టి, రాగి జావ తరచుగా తీసుకుంటే ఒత్తిడి, మనోవ్యాధులను తగ్గించుకోవచ్చు. తయారుచేసే విధానం రాగి జావను తయారుచేయడం చాలా సులభం. ముందుగా రాగి పిండిని నీటిలో కలిపి, మరిగించడం అవసరం. ఈ మిశ్రమాన్ని బాగా మరిగించాక, చిటికెడు ఉప్పు లేదా బెల్లం కలిపి తీసుకోవచ్చు. కొందరు దీనిలో పాలు, బాదం పప్పు కూడా కలిపి రుచిగా తీసుకుంటారు. రాగి జావ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు అనేకం. ఇది ఆరోగ్యానికి సహాయపడటమే కాకుండా, శరీరానికి అవసరమైన అనేక పోషకాలను అందిస్తుంది. రాగి వంటి సంప్రదాయ ఆహార పదార్థాలు మన ఆరోగ్యాన్ని కాపాడటంలో ఎంతో ముఖ్యమైనవి. ఈ కారణంగా రాగి జావను మన ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన శైలిని కొనసాగించవచ్చు

# ప్రతి రోజూ జొన్న రొట్టెలు తింటున్నారా?.. అయితే మీ శరీరంలో కలిగే మార్పులు ఇవే!


జొన్నలు లేదా సొర్గమ్ అనేది ఒక పౌష్టిక ధాన్యం, జొన్న రొట్టెలు తెలుగునాట సంప్రదాయ ఆహార పదార్థాలలో ఒకటి. ఇది పూర్వకాలం నుండి మన ఆహారంలో ముఖ్యమైన భాగంగా ఉంది. జొన్నలలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, మరియు ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండి, శరీరానికి ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు అందిస్తాయి. జొన్న రొట్టెలు రోజూ తినడం వల్ల కలిగే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. 1. శరీరానికి శక్తి జొన్న రొట్టెలు అధిక పౌష్టిక విలువలను కలిగి ఉంటాయి. ఇవి కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, మరియు ఇతర ముఖ్యమైన పోషకాలు ఎక్కువగా కలిగి ఉండడం వలన శరీరానికి ఇంధనం అందించి, శక్తిని నిలుపుకొంటాయి. రోజూ ఉదయాన్నే జొన్న రొట్టెలు తినడం వలన శరీరానికి అవసరమైన శక్తిని అందించి, చురుకుదనాన్ని కలిగిస్తాయి. "ఆమ్రపాలి పవన్ పేషీకి కాదు..! అందుకేనా చంద్రబాబు ఆలస్యం..?" 2. జీర్ణవ్యవస్థకు మేలు జొన్నలలో అధికంగా ఉండే డైట్ ఫైబర్ జీర్ణవ్యవస్థను క్రమబద్ధంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం సమస్యలను తగ్గించి, పేగు సంరక్షణను మెరుగుపరుస్తుంది. ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారం తినడం వలన జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. జొన్న రొట్టెలు తీసుకోవడం వలన జీర్ణం సులభంగా జరుగుతుంది. 3. బరువు తగ్గడంలో సహాయం జొన్న రొట్టెలు తినడం వలన బరువు తగ్గేందుకు సహాయపడవచ్చు. వీటిలో ఉండే పీచు (ఫైబర్) మరియు ప్రోటీన్ ఎక్కువ ఉండడం వలన, ఆకలి త్వరగా వేయదు. ఇది చాలా కాలం కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. అధిక కొలెస్ట్రాల్ తగ్గించి, అనవసరమైన కేలరీలను తగ్గించుకోవచ్చు. బరువు తగ్గాలనుకునే వారు జొన్న రొట్టెలను తమ ఆహారంలో భాగం చేసుకోవచ్చు. 4. రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ జొన్నల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, కాబట్టి ఈ రొట్టెలు తినడం వలన రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుంది. జొన్న రొట్టెలు తినడం వలన రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించి, మధుమేహం రాకుండా చూసుకోవచ్చు. "ఏపీలో మద్యం రేట్లు తగ్గలేదా ? రూ.99 క్వార్టర్ బాటిల్ కిక్కెంత ?" 5. హృదయ ఆరోగ్యం జొన్న రొట్టెలు హృదయ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో ఉండే ఫైబర్ మరియు యాంటీ ఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, గుండె సంబంధిత వ్యాధులను నివారిస్తాయి. ఇవి గుండె రోగాలను దూరంగా ఉంచడంలో సహాయపడతాయి. హృదయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి జొన్న రొట్టెలు తినడం మంచిదని సూచించబడింది. 6. రక్తహీనతను తగ్గిస్తుంది జొన్నలు అధికంగా విటమిన్లు, ఖనిజాలు కలిగి ఉంటాయి. ముఖ్యంగా, ఇనుము, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ ః వంటి విటమిన్లు శరీరానికి పుష్కలంగా అందుతాయి. ఇవి శరీరంలో రక్తహీనతను (అనీమియా) తగ్గించడంలో సహాయపడతాయి. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. " కిర్రాక్ ఆర్పీకి జబర్దస్త్ నటుడు కౌంటర్.. రోజాకు మద్దతుగా కామెంట్స్ " 7. ఎముకల బలం



జొన్నల్లో ఉన్న మెగ్నీషియం, కాల్షియం వంటి ఖనిజాలు ఎముకల బలాన్ని పెంచుతాయి. ఎముకల సంబంధిత వ్యాధులు మరియు నాజుకుతనం సమస్యలను తగ్గించడానికి జొన్న రొట్టెలు మంచి ఆహారం. దీన్ని రోజూ తినడం వలన ఎముకలు బలంగా ఉంటాయి, ముఖ్యంగా వృద్ధులకు ఇది ఎంతో మేలు చేస్తుంది. 8. కాన్సర్ నిరోధకత జొన్నల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వలన, ఇవి క్యాన్సర్ కణాల వృద్ధిని నిరోధించడంలో సహాయపడతాయి. జొన్నలలో పోలీఫినాల్స్ అనే పదార్థం ఉండి, ఇది శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్‌ను తగ్గిస్తుంది. ఫ్రీ ర్యాడికల్స్ శరీరానికి హాని చేసేవి కాబట్టి, జొన్నలు తీసుకోవడం వలన ఈ ప్రమాదాన్ని నివారించవచ్చు. 9. రోగనిరోధక వ్యవస్థ బలోపేతం జొన్నల్లో ఉండే విటమిన్ సి మరియు ఇతర యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ఇది శరీరంలో వ్యాధి కారకులను ఎదుర్కొనే శక్తిని పెంచుతుంది. రోగనిరోధక వ్యవస్థ బలంగా ఉండటంతో, శరీరం అనేక వ్యాధులను సులభంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటుంది. 10. మానసిక ప్రశాంతత జొన్నల్లో ఉండే ఫైబర్ మరియు ప్రోటీన్లు నెమ్మదిగా జీర్ణమవుతూ, మెదడుకు అవసరమైన శక్తిని అందిస్తాయి. దీనివల్ల మానసిక ప్రశాంతత కలిగించి, ఉత్కంఠ, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. రోజూ జొన్న రొట్టెలు తినడం వలన మెదడుకు సరైన ఆహారం అంది, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. జొన్న రొట్టెలు మన ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా ప్రయోజనకరంగా ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన పౌష్టిక విలువలను అందించడమే కాకుండా, జీర్ణవ్యవస్థను మెరుగుపరచడం, బరువు తగ్గించడం, గుండె ఆరోగ్యం, ఎముకల బలం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. సంప్రదాయ ఆహారంలో భాగమైన జొన్న రొట్టెలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు.

# పుచ్చ గింజలు పారేస్తున్నారా? ఇవి తెలిస్తే తెచ్చుకుని మరీ తింటారు!


ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఇటీవల ఆరోగ్యం పైన చాలామందికి అవేర్నెస్ వచ్చింది. ఈ క్రమంలో ఆరోగ్యంగా ఉండాలంటే ఏం తినాలి? ఏం తినకూడదు? అనేది తెలుసుకొని మరీ జాగ్రత్త పడుతున్నారు. ఆరోగ్యంగా ఉండాలనుకునేవారు, శరీరానికి అన్ని పోషకాలు అందాలని భావించేవారు కొన్ని రకాల గింజలను తింటే ప్రయోజనం ఉంటుందని గుర్తించారు. గుమ్మడి గింజలు, పొద్దుతిరుగుడు గింజలు, పుచ్చ గింజలు, ఫ్లాక్స్ సీడ్స్ ఇలా రకరకాల గింజలు మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని గుర్తించారు. పుచ్చ గింజల్లో పోషకాలు ఫుల్ ఇక గింజలలో విశేషమైన పోషకాలు ఉన్న పుచ్చగింజలు ఇచ్చే ఆరోగ్య ప్రయోజనాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చాలామంది పుచ్చకాయలను తిని పుచ్చగింజలను మాత్రం పారేస్తారు. అయితే పుచ్చగింజల్లో బోలెడు పోషకాలు ఉంటాయని అవి మనకు కావలసిన ఆరోగ్యాన్ని ఇస్తాయని తెలుసుకోవలసిన అవసరం ఉంది. పుచ్చకాయ గింజల్లో విటమిన్లతో పాటు మెగ్నీషియం, ఐరన్, పొటాషియం, ఫాస్ఫరస్, జింక్, కాపర్, మాంగనీస్ సమృద్ధిగా ఉంటాయి. "ఆమ్రపాలి పవన్ పేషీకి కాదు..! అందుకేనా చంద్రబాబు ఆలస్యం..?" పుచ్చ గింజలతో గొప్ప ఆరోగ్య ప్రయోజనాలు పుచ్చగింజలలో ఉండే అమైనో యాసిడ్ లు రక్తనాళాలను వెడల్పు చేసి రక్తప్రసరణ సాఫీగా జరిగేలా చేస్తాయి. పుచ్చ గింజలు మనకు గుండె జబ్బులు రాకుండా నిరోధిస్తాయి. మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని గణనీయంగా పెంచుతాయి. పుచ్చగింజల్లో ఉండే మోనోసాచ్యురేటెడ్, పాలి అన్సాచ్యురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. పుచ్చ గింజలతో పురుషులలో వీర్య కణాల వృద్ధి పుచ్చగింజలలో ఉండే లైకోపీన్ పురుషులలో వీర్యకణాల అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుంది. పుచ్చ గింజలు స్పెర్మ్ కౌంటును పెంచి, స్పెర్మ్ నాణ్యతను కూడా మెరుగుపరుస్తాయి. పురుషుల సంతాన ఉత్పత్తికి ఇవి ఎంతగానో దోహదం చేస్తుంది. పుచ్చ గింజలను ఆహారంలో భాగంగా చేసుకుంటే కండరాలు బలోపేతం అవుతాయి. ఇవి కండరాల నొప్పులను గణనీయంగా తగ్గిస్తాయి. పుచ్చ గింజలు మన మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. : ఎన్కౌంటర్ చేయండి.. డబ్బు తీసుకెళ్లండి । బరువు తగ్గేందుకు పుచ్చ గింజలు మన శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి కాపాడతాయి. మన జ్ఞాపక శక్తిని పెంచడానికి, ఏకాగ్రతను మెరుగుపరచడానికి పుచ్చ గింజలు ఎంతగానో దోహదం చేస్తాయి. బరువు తగ్గడానికి కూడా పుచ్చ గింజలు దోహదం చేస్తాయి. పుచ్చగింజలలో లభించే మెగ్నీషియం జీవక్రియకు సంబంధించిన శక్తి ఉత్పత్తిలో ముఖ్యమైన పాత్ర పోషించి మన జీవక్రియను మెరుగుపరుస్తుంది. పుచ్చ గింజలలో చాలా తక్కువ క్యాలరీలు ఉండడం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి పోషకాహారం అని చెప్పాలి.




# ఇంట్లో ఈ మొక్కలుంటే..అందానికి అందం, ఆరోగ్యానికి ఆరోగ్యం

ఇంట్లో పెంచుకునే మొక్కలు అందానికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తాయి. కొన్ని మొక్కలు గాలిని శుద్ధి చేస్తాయి, ఒత్తిడిని తగ్గిస్తాయి, మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. ఆరోగ్యానికి మేలు చేసే కొన్ని మొక్కలు: స్నేక్ ప్లాంట్: ఈ మొక్క గాలిలోని బెంజీన్, ఫార్మాల్డిహైడ్ వంటి విషపదార్థాలను తొలగించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది చాలా తక్కువ నీరు అవసరమైన మొక్క కాబట్టి, దీనిని పెంచడం చాలా సులభం. అలోవెరా: అలోవెరా మొక్క చర్మ సంరక్షణకు చాలా ఉపయోగపడుతుంది. ఇది గాయాలు మానేయడానికి, చర్మం మంట తగ్గించడానికి సహాయపడుతుంది. తులసి: తులసి మొక్క ఆయుర్వేదంలో చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది. ఇది జలుబు, దగ్గు వంటి సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది. "తెలంగాణ ఐఏఎస్ అధికారికి ఏపీలో తొలి పోస్టింగ్-ఎక్కడో తెలుసా ?" స్పైడర్ ప్లాంట్: స్పైడర్ ప్లాంట్ గాలిని శుద్ధి చేయడంతో పాటు, వాతావరణాన్ని తేమగా ఉంచుతుంది. ఇది చాలా తక్కువ కాంతిలో కూడా బాగా పెరుగుతుంది. పీస్ లిల్లీ: పీస్ లిల్లీ మొక్క గాలిలోని బెంజీన్, ఫార్మాల్డిహైడ్, ట్రైక్లోరోఎథిలిన్ వంటి విషపదార్థాలను తొలగించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది నిద్రను ప్రేరేపించడానికి కూడా సహాయపడుతుంది. ఇంట్లో మొక్కలు పెంచడం వల్ల కలిగే మరికొన్ని ప్రయోజనాలు: మొక్కలను చూడడం, వాటిని తాకడం మనసును ప్రశాంతంగా ఉంచుతుంది.మొక్కలను పెంచడం ఒక రకమైన కళ. ఇది మనలోని క్రియేటివిటీని పెంపొందిస్తుంది. మొక్కలు గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను తీసుకొని ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. ఇది గాలి నాణ్యతను మెరుగుపరుస్తుంది.మొక్కలు ఎంచుకునేటప్పుడు ఈ కారణాలను పరిగణనలోకి తీసుకోండి. కొన్ని మొక్కలు ఎక్కువ కాంతిని ఇష్టపడతాయి, మరికొన్ని తక్కువ కాంతిలో బాగా పెరుగుతాయి.కొన్ని మొక్కలకు ఎక్కువ నీరు అవసరం, మరికొన్ని తక్కువ నీరు అవసరం.మీ ఇంటి అలంకరణ: మీ ఇంటి అలంకరణకు తగిన మొక్కలను ఎంచుకోండి. ఎన్కౌంటర్ చేయండి.. డబ్బు తీసుకెళ్లండి । ముఖ్యమైన విషయం: మొక్కలను ఎంచుకునేటప్పుడు, అవి విషపూరితమైనవో కావో తెలుసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా పిల్లలు లేదా పెంపుడు జంతువులు ఉన్న ఇళ్లలో విషపూరితమైన మొక్కలను పెంచకూడదు. చిట్కాలు: మొక్కలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచండి.మొక్కలకు తగినంత నీరు మరియు ఎరువులు అందించండి.మొక్కలను క్రమం తప్పకుండా కత్తిరించండి. మీ ఇంటిని ప్రకృతి అందంతో నింపడానికి మరియు ఆరోగ్యంగా ఉండడానికి మొక్కలు పెంచడం చాలా మంచి మార్గం.






# 'సింగిల్' ట్రైలర్.. అబ్బాయిల కోసం శ్రీ విష్ణు లవ్ టిప్స్



తెలుగు సినిమా ప్రేక్షకుల ముందుకు మరో రొమాంటిక్ కామెడీ సినిమా రాబోతోంది. ఎంటర్టైన్‌మెంట్ కింగ్ శ్రీ విష్ణు ప్రధాన పాత్రలో నటించిన 'సింగిల్' సినిమా ట్రైలర్ లేటెస్ట్ గా విడుదలైంది. గీతా ఆర్ట్స్ సమర్పణలో, కాల్య ఫిలిమ్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. కేతికా శర్మ, ఇవానా హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఎంటర్టైన్మెంట్ కు న్యూ డోస్ ఇవ్వబోతున్నట్లు ట్రైలర్ స్పష్టంగా చెబుతోంది.కానీ ట్రైలర్ ప్రారంభం నుంచే నవ్వులు పూయించేలా ఉంటుంది. శ్రీ విష్ణు ప్రేమలో విజయవంతం కావాలంటే మూడు టిప్స్ అంటూ చెప్పడం ఫన్‌గా కనిపించింది. ముద్దుగా మంచి అబ్బాయిగా కనిపించడం, తరువాత బ్యాడ్ బాయ్ యాటిట్యూడ్ చూపించడం, చివరగా మాస్ వాయిస్‌లో రౌడీగా మారడం వంటి మూడు దశలను ఫన్నీగా చూపించారు. ఈ క్రమంలో పూర్వ అనే అమ్మాయిని ప్రేమించగా, మరో అమ్మాయి హరిణి గుండె లోతుల్లో ప్రేమను పంచుకుంటోంది. ఇలా ట్రయాంగిల్ లవ్ లో కథ నడుస్తుందని అర్థమవుతోంది. ఈ కథనానికి సరదా గమ్మత్తైన ట్రీట్‌మెంట్‌తో కాంబినేషన్ ఇచ్చారు. శ్రీ విష్ణు టైమింగ్, డైలాగ్ డెలివరీ ట్రైలర్‌లోనే ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ం ముఖ్యంగా బాలకృష్ణ స్టైల్‌ను అనుకరిస్తూ ఇచ్చిన మిమిక్రీ సీన్ నవ్వులు తెప్పించనుంది. కేతికా శర్మ, ఇవానాలు కూడా తమ క్యారెక్టర్‌లకు పర్ఫెక్ట్ గా సరిపోయారు. వెన్నెల కిషోర్ కామెడీ సీన్స్ ట్రైలర్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. టెక్నికల్‌గా చూస్తే, సినిమాకు బలమైన సపోర్ట్ కనిపిస్తోంది. ఆర్. వెల్‌రాజ్ సినిమాటోగ్రఫీ విజువల్స్‌కు స్పెషల్ లుక్ ఇచ్చింది. విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ సినిమాకి ఎనర్జీని పెంచింది. ప్రవీణ్ కేఎల్ ఎడిటింగ్ స్పీడ్‌తో సినిమా రీతిని క్లీన్‌గా తీసుకెళ్లేలా ఉంది. గీతా ఆర్ట్స్, కాల్య ఫిలిమ్స్ నిర్మాణ విలువలు సినిమా ప్రమోషన్స్‌లోనే హై స్టాండర్డ్‌గా కనిపిస్తున్నాయి. ఈ వేసవిలో మజా కోరుకునే ప్రేక్షకులకు 'సింగిల్' సినిమా మంచి ట్రీట్ అవుతుందనడంలో సందేహం లేదు. మే 9న థియేటర్లలో విడుదలకానున్న ఈ సినిమా యూత్, ఫ్యామిలీ ఆడియన్స్ రెండింటినీ ఆకట్టుకునేలా టచ్ చేస్తుందని ట్రైలర్ చూపిస్తోంది. మరి శ్రీ విష్ణు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటాడో చూడాలి.

# 'ప్రేమలు' కంటే సాలీడ్ గా జింఖానా మ్యాజిక్



ఈ మధ్యకాలంలో యూత్ ను ఆకట్టుకునే సినిమాలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. 'జాతిరత్నాలు', 'మ్యాడ్' వంటి సినిమాల విజయానంతరం, మళ్ళీ అలాంటి ఫీల్ ఉన్న మూవీకి తెలుగు ప్రేక్షకులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మలయాళ హిట్ మూవీ 'అలప్పుఝ జింఖానా'ను తెలుగులో 'జింఖానా' పేరుతో విడుదల చేశారు. 'ప్రేమలు'తో గుర్తింపు తెచ్చుకున్న నెస్లాన్ కె గఫూర్ ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీ, విడుదలైన మొదటి షో నుంచే మంచి టాక్ తెచ్చుకుంది. 'జింఖానా' సినిమాకు యువత నుండి ఊహించని రెస్పాన్స్ లభిస్తోంది. ముఖ్యంగా మొదటి రోజు నుండి పాజిటివ్ వర్డ్ ఆఫ్ మౌత్ తెచ్చుకున్న ఈ సినిమా, మూడు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ సాధించి లాభాల దిశగా పరుగులు పెట్టుతోంది. మలయాళ డబ్బింగ్ సినిమాగా వచ్చి, స్ట్రైట్ తెలుగు సినిమాల రేంజ్ లో రెస్పాన్స్ దక్కించుకోవడం విశేషం. కథలోని నేటివిటీ టచ్, పంచ్ డైలాగ్స్, చక్కటి సంగీతం సినిమాకు అదనపు బలంగా నిలుస్తున్నాయి. కానీ తాజా సమాచారం ప్రకారం, 'ప్రేమలు' మూవీని మించిపోయేలా 'జింఖానా' వసూళు దూసుకుపోతున్నాయి. థియేటర్స్ లో హౌస్‌ఫుల్ బోర్డులు మారుమోగుతున్నాయి. నైజాంలో ఇప్పటికే థియేటర్ కౌంట్ పెరిగిందని ట్రేడ్ వర్గాలు తెలిపాయి. నెస్లాన్ నటనకు, సినిమాలోని మ్యూజిక్‌కు యూత్ ఫిదా అయిపోయారు. ముఖ్యంగా క్యాచీ పంచ్ లైన్స్ యువతను బాగా ఆకర్షిస్తున్నాయి. దర్శకుడు ఖలీద్ రెహమాన్ 'తల్లుముల' తర్వాత తెరకెక్కించిన ఈ సినిమా, ఫన్ ఎమోషన్ తో ప్రేక్షకులను మెప్పిస్తోంది. బాక్సింగ్ అకాడమీ నేపథ్యంలో నడిచే కథలో స్నేహం, ప్రేమ, జీవన ప్రయాణం లాంటి అంశాలు బాగా సెట్టయ్యాయి. మ్యూజిక్ కూడా సినిమాకు మంచి మైలేజ్ వచ్చింది. థియేటర్లలో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కి ప్రేక్షకులు చప్పట్లు కొడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. మొత్తం మీద ఈ వేసవి సీజన్‌లో 'జింఖానా' ఓ మినీ సెన్సేషన్ క్రియేట్ చేసింది. సరదాగా నవ్విస్తూ, లైట్ హార్ట్ ఎమోషన్ అందించిన ఈ సినిమా, ఫ్యామిలీస్‌కు, యూత్‌కు ఓ పర్ఫెక్ట్ ఎంటర్టైన్‌మెంట్ గా నిలుస్తోంది. ఇలాంటి సినిమాలు సీజనల్ బాక్స్ ఆఫీస్‌కు మంచి ఊపును ఇస్తాయి. కంటెంట్ ఉన్న సినిమాలపై తెలుగు ప్రేక్షకులు చూపిస్తున్న స్పందనకు ఇది మరో ప్రత్యక్ష ఉదాహరణ అని చెప్పవచ్చు.

# మళ్లీ వైరల్ అవుతున్న వింక్ బ్యూటీ

: మలయాళీ ముద్దుగుమ్మ ప్రియా ప్రకాష్ వారియర్ సోషల్ మీడియా కారణంగా పాన్ ఇండియా రేంజ్ గుర్తింపు దక్కించుకుంది. ఒక్క సినిమా హిట్ కాకుండానే ఈ అమ్మడికి జాతీయ స్థాయిలో స్టార్‌డం దక్కింది. ఒరు ఆదార్ లవ్ సినిమాలోని ముద్దుగన్ పేల్చడంతో పాటు, కన్ను గీటే సన్నివేశం కారణంగా ఈమెకు వచ్చిన పాపులారిటీతో ఎక్కువ సినిమాల్లో నటించే అవకాశం దక్కించుకుంది. హీరోయిన్‌గా పలు సినిమాల్లో నటించినా పెద్దగా సక్సెస్‌లు దక్కించుకోలేక పోతున్న ఈ అమ్మడు ఇటీవల తమిళ్ స్టార్ హీరో అజిత్ నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించడంతో పాటు, ఐటెం సాంగ్‌లోనూ నటించడం ద్వారా వార్తల్లో నిలిచింది. ఒశ్రీబనీ ఖీవజీట – మహాభారతం.. ఈ ముచ్చట్లకేం కానీ అజిత్ గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాతో బాక్సాఫీస్ వద్ద దాదాపుగా రూ.200 కోట్ల వసూళ్లు సాధించినట్లు సమాచారం అందుతోంది. ఆ స్థాయి వసూళ్లు నమోదు కావడంతో మాత్రమే కాకుండా సినిమాలో ఆమె పాత్రకు, ఆమె ఐటెం సాంగ్‌కి మంచి గుర్తింపు దక్కింది. సినిమాలో కనిపించింది కొద్ది సమయం అయినా కూడా నోటెడ్ అయింది. దాంతో ప్రియా ప్రకాష్ వారియర్‌కి ఆ సినిమా ముందు ముందు మరిన్ని ఆఫర్లు తెచ్చి పెట్టే అవకాశాలు ఉన్నాయని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సినీ విశ్లేషకులు సైతం ప్రియా ప్రకాష్ వారియర్ కెరీర్ గాడిలో పడ్డట్లే అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాదిరిగా మరోసారి ప్రియా ప్రకాష్ వారియర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో ఈమె చేసిన పాటకు సంబంధించిన క్లిప్స్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. సినిమా విడుదల కాక ముందు పెద్దగా ఈ పాటను జనాలు పట్టించుకోలేదు. ఎప్పుడైతే సినిమా విడుదలైందో పాటకు మంచి స్పందన దక్కింది. యూట్యూబ్‌లో అత్యధిక వ్యూస్‌ను రాబడుతూ దూసుకు పోతుంది. ఇటీవల వచ్చిన వీడియో సాంగ్‌కి మంచి స్పందన వస్తోంది. అత్యధిక వ్యూస్‌ను దక్కించుకోవడం మాత్రమే కాకుండా చాలా మంది ఈ పాటను షార్ట్ వీడియో షేర్ చేయడం లేదంటే రీల్స్‌గా షేర్ చేయడం చేస్తున్నారు. తద్వార ప్రియా ప్రకాష్ వారియర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చాలా కాలం తర్వాత ఈ అమ్మడు నెట్టింట ఈ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. హీరోయిన్‌గా నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచడంతో ఈ అమ్మడికి ఆఫర్లు దక్కడం లేదు. చిన్నా చితక సినిమాల్లో మెయిన్ రోల్స్ దక్కినా అవి ప్రయోజనం కలిగించడం లేదు. ఇక పెద్ద సినిమాల్లో ఇలా చిన్న పాత్రల్లో కనిపించినా కూడా మంచి ఫలితం ఉంటుందని నిరూపితం అయ్యింది.





# డ్రాగన్ కయాదు కి బిగ్ ఛాన్స్

ఈ మధ్య కాలంలో తమిళ్‌తో పాటు తెలుగు ఇతర సౌత్ ఇండియన్ భాషల్లో ఎక్కువగా వినిపిస్తున్న హీరోయిన్స్ పేర్లలో కయాదు లోహర్ ఒకటి. ఈ అమ్మడు కన్నడ మూవీ ముగిల్పేటతో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఆ తర్వాత మలయాళ సినిమా పతోన్పథం నూత్తండులో నటించింది. ఆ వెంటనే తెలుగు సినిమా అల్లూరి లో ఈమె నటించింది. కన్నడం, మలయాళం, తెలుగు సినిమాల తర్వాత ఈమెకు మరాఠీ సినిమాలో ఆఫర్ దక్కింది. 2023లో మరాఠీ మూవీ ఐ ప్రేమ్ యు సినిమాలో నటించడం ద్వారా తమిళ్ మూవీ 'డ్రాగన్'లో ఛాన్స్ దక్కింది. ప్రదీప్ రంగనాథన్ కి జోడీగా కయాదు లోహర్ ఒక హీరోయిన్‌గా నటించి మెప్పించిన విషయం తెల్సిందే. కానీ అంతకు ముందు చేసిన సినిమాలు పెద్దగా హిట్ కాకపోవడంతో ఆఫర్లు అడపా దక్కించుకుంటూ వచ్చిన కయాదు లోహర్ 'డ్రాగన్' సినిమా సూపర్ హిట్ కావడంతో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకుంది. కోలీవుడ్‌లో ఏకంగా స్టార్ హీరో శింబు సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఇప్పటికే ఈమె తమిళ్ మూవీ ఇదయం మురళి లో నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమా ఇంకా విడుదల కాకుండానే తమిళ్ స్టార్ హీరో శింబుతో నటించేందుకు రెడీ అయింది. తాజాగా శింబు 49 చిత్ర యూనిట్ సభ్యులు కయాదు లోహర్ కు వెల్‌కమ్ చెబుతూ సోషల్ మీడియా ద్వారా ఒక పోస్ట్‌ను షేర్ చేశారు. ఆకట్టుకునే అందంతో పాటు మంచి నటన ప్రతిభ ఈ అమ్మడి సొంతం అని డ్రాగన్ సినిమాతో నిరూపితం అయ్యింది. టాలీవుడ్‌లో ఈమె ఇప్పటికే అల్లూరి అనే సినిమాలో నటించింది. కానీ తెలుగులో గుర్తింపు దక్కలేదు. డ్రాగన్ సినిమా తెలుగు వర్షన్ కారణంగా ఈ అమ్మడికి గుర్తింపు దక్కింది. తెలుగులో ఈ అమ్మడికి ఇప్పటికే ఒకటి రెండు ఆఫర్లు వచ్చాయని, చర్చల దశలో ఉన్న ఆ సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. అతి త్వరలోనే కయాదు లోహర్ తమిళ్, తెలుగు సినిమాల్లో మరింత బిజీ కావడం ఖాయం అంటూ సినీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కయాదు లోహర్ ఓకే చెప్పాలే కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఆమె ఏడాదిలో అరడజను సినిమాలను చేయగలదు అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు.కయాదు లోహర్ తన కెరీర్‌ను ఆభరణాల ప్రమోషన్‌తో ప్రారంభించింది. 2021లో టైమ్స్ ఫ్రెష్ ఫేస్ కాంపిటీషన్‌లో పాల్గొనడంతో కన్నడ సినిమాలో అవకాశం దక్కించుకుంది. ఇప్పుడు తమిళనాట ప్రముఖ దర్శకుడు రామ్ కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వంలో రూపొందుతున్న ాఖీ49 చిత్రంలో నటించే అవకాశం దక్కడంతో ముందు ముందు ఈమె నుంచి మరిన్ని పెద్ద ప్రాజెక్ట్‌లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. తమిళ్‌లోనే కాకుండా ఈమెకు తెలుగు, కన్నడ భాషల్లోనూ అభిమానులు ఉన్నారు. సోషల్ మీడియా ద్వారా ఈమె తన అందమైన ఫోటోలను, వీడియోలను రెగ్యులర్‌గా షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా 2.5 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను ఈ అమ్మడు కలిగి ఉంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టిన తక్కువ సమయంలోనే ఈ స్థాయి ఫాలోవర్స్‌ను దక్కించుకోవడం పెద్ద విషయం.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**